స్థాపితము 1926 రిజిస్టర్ నెం. ఎ. 92

# గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి. ఎం.ఏ

నంపుటి 15 సంచిక 99 | హైదరాబాద్ మంగళవారం 17-4-1962 | 4 పేజీలు 7 నయాపైసలు

**బాలానగర్‌లో ఉషా కుట్టుమిషన్లఫ్యాక్టరీ**

హైదరాబాద్ ఏప్రిల్ 16 ఈ మధ్య బాలానగర్‌లో ప్రారంభించబడిన ఉషా కుట్టుమిషన్ల ఫ్యాక్టరీ త్వరలో ఉత్పత్తి ప్రారంభిస్తుంది. ఉషా కుట్టుమిషన్లు పలువురు వ్యాపారులు పంపిణీ చేస్తున్నట్లు. బ్రాంచి మేనేజర్ల 4 వ వార్షిక సమావేశంలో ఉషా కంపెనీ అధ్యక్షుడు శ్రీ ఎల్. థిషెన్ పరూఖ్ అగర్‌వాల్ ఈ విషయాన్ని వెల్లడించారు. ఉషా ఉత్పత్తులు అమెరికా, ఆస్ట్రేలియా ఇతర యూరోపియన్ దేశాలకు నానాటికి అధికంగా ఎగుమతి చేయబడుతున్నవనీ, కాంబోడియా, ఫిలిప్పైన్స్, ఫ్రాన్సు పశ్చిమ ఇండీస్ సామాలీ ల్యాండ్‌లో ఉషా వస్తువులకు గిరాకీ ఉందని ఆయన తెలిపారు. బాలానగర్ ఫ్యాక్టరీకి రు. 5 కోట్లు వ్యయమవుతుంది.

**అలహాబాద్ కాల్పులలో గాయపడిన వారిలో ఇద్దరి మృతి**

అలహాబాదు, ఏప్రిల్ 16

అలహాబాదు నగర పోలీసుయంత్రం మొన్న రాత్రి జరిగిన అల్లరుల సందర్భంగా పోలీసు కాల్పులవల్ల గాయపడిన 8 మందిలో ఇద్దరు నేడు వైద్యశాలలో మరణించారు. గాయపడిన 8 మందిలో ముగ్గురు ప్రమాదస్థితిలోనున్నట్లు నిన్న అధికారికంగా ప్రకటించబడియుండెను. నిన్న రాత్రి విధింపబడిన కర్ఫ్యూ యీ రోజు ఉదయము తొలగించబడినది. నగరంలో మరొక సంఘటనలూ జరుగలేదు.

# కేంద్ర ఉద్యోగులకు డి. ఏ.ను పెంచుతూ ప్రభుత్వ ప్రకటన

## గతనవంబర్ నుండి అమలుపరచుటకు ఆర్థిక మంత్రిత్వ నిర్ణయం

ఏప్రిల్ 14 న జరిగినగర్‌లో సమాచార కేంద్రానికి రాష్ట్ర సమాచార మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ప్రారంభోత్సవం జరిపిన దృశ్యం.

### డి. ఏ. పెంపువల్ల ప్రభుత్వానికి 13 కోట్ల అధిక వ్యయం: 20 లక్షల మందికి లాభం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16

రెండవ పే కమిషన్ సిఫార్సుల ననుసరించి పెరిగిన జీవన వ్యయాన్ని ప్రతిహతం చేయుటకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల దాదాపు 20 లక్షల మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు అధిక కరువు భృతిని పొందుదారు. ఈ అధిక కరువు భృతి చెల్లింపు గత నవంబర్ 1 వ తేదీనుండి అమలులోకి వస్తుంది. ఇందువల్ల జీవన వ్యయం 75 శాతం వరకు ప్రతిహత మౌతుంది.

12 మాసాల కాలంలో వినిమయ ధర సూచి 115 పై. 10 పాయింట్ల సరాసరి యున్నచో ప్రభుత్వం కరువు భృతిని తగురీతి పెంచాలని పేకమిషన్ సిఫార్సుచేసింది. రు. 400 వరకు నెల నెల ప్రారంభ వేతనమున్న ఉద్యోగులందరికీ డి. ఏ. సౌకర్యాలనికూడ పేకమిషన్ సూచించింది.

1960 నవంబర్ నుండి 1961 అక్టోబర్ వరకు 12 నెలల సరాసరి వినిమయధర సూచి 125. కనుక రు. 320 లోపు వేతనం పొందుచున్న ఉద్యోగులకు డి. ఏ. పెంచుటకు యిపుడుప్రభుత్వం నిర్ణయించింది. ఈ పెంపు నకు రు. 320 మరియు రు. 899 మధ్యవేతనం పొందువారికికూడవర్తింపచేస్తారు.

ప్రభుత్వం చేసిన యీ నిర్ణయము వల్ల సంవత్సరానికి 13 కోట్లు అధిక వ్యయమవుతుంది.

ఆర్థిక మంత్రిత్వం ప్రకటన ప్రకారం రు. 150లోపు వేతనమున్నవారు రు. 15; రు. 150 నుండి 299 వరకు వేతనమున్నవారు రు. 30; రు. 321 నుండి [illegible] వేతనమున్నవారు రు. 10 డి. ఏ. పొందుదారు.

వినిమయ ధర సూచి ధరలలో పెంపును సూచించినపుడు యెప్పుడన వరమైతే అప్పుడు డి. ఏ. ను రివైజ్ చేసి 50 శాతం పెంచుట జరుగుతుందని యింకా ఆదనముగా అవసరమున్న పరిశీలింపబడుతుందని 1960 లో పార్లమెంటులో ప్రకటించబడింది. అయినా ప్రభుత్వం పెరిగిన జీవనప్రమాణాన్ని 75 శాతం వరకు ప్రతిహతం చేయుటకు ఉద్దేశించి ప్రస్తుత డి.ఏ. పెంపును ప్రకటించింది.

### లోకసభలో కూర్చున్న మాజీ ఎం. పి.

ఎలా హాజరు కాగలిగాడని విచారణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16

కొత్తగా ఎన్నికయిన లోకసభా సభ్యులు ప్రమాణాలు స్వీకరిస్తుంటే ఒక మాజీ లోకసభా సభ్యుడు కాసేపటి వరకు కూర్చునే స్థానానికి సమీపంలో కూర్చుండి పరిణామాలపాటు చూసి వెళ్ళిపోయాడు.

సభ్యుడుకాని వ్యక్తి లోకసభలో ప్రవేశించిన విషయం అధికారులు గమనించేలోగా అతడు వెళ్ళిపోవడము జరిగింది.

మాజీ సభ్యులంతా పార్లమెంటు సెంట్రల్ హాలులో నికి రావచ్చు. అలాగే లోపలి లాబీల్లోకి, ప్రముఖ పౌరులు గ్యాలరీలోకి రావచ్చు. వారు లోకసభా సమావేశ మందిరంలోకి రాజాలరు. అయితే యీ మాజీ సభ్యుడు ఎలా రాగలిగాడని ఇప్పుడు విచారణ సాగిస్తున్నారు.

రాజ్యాంగంలోని 99వ నిబంధన ప్రకారం సభ్యుడు కానివ్యక్తి ఇలా లోకసభలో కూర్చుంటే తడవకొక 500 రూపాయల చొప్పున అతనిమీద వసూలుచేయాల్సి ఉంటుంది.

### సోషలిస్టు లోకసభ నాయకుడు

శ్రీ [illegible] యాదవ్ [illegible]

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16

మూడవ పార్లమెంటులోని 8 గురు సభ్యుల సోషలిస్టు వర్గము తమ నాయకత్వానికి శ్రీ రామ్ సేవక్ యాదవ్‌ను యెన్నుకున్నది.

ఉప నాయకుడుగా శ్రీ భూపేంద్ర నారాయణ్ మండల్, కార్యదర్శి మరియు విప్‌గ శ్రీ కిషన్ పట్నాయక్ లోహియాగారి శ్రీమతి రామదేవి జాగ్రి యెన్నికయ్యారని సోషలిస్టు పార్టీ పార్లమెంటరీబోర్డు నేడు ప్రకటించింది.

డా॥ రాధాకృష్ణన్, జాకిర్ హుసేన్‌లను బలపరచుటకు నిర్ణయం

రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి పదవులకు డా॥ రాధాకృష్ణన్, డా॥ జాకిర్ హుసేన్ అభ్యర్థిత్వాలను బలపరచాలని సోషలిస్టు పార్లమెంటరీపార్టీ తీర్మానించింది.

### ఉటక్మండ్‌లో గుల్హాతీ కమిషన్ సమావేశం ప్రారంభం

ఉటక్మండ్, ఏప్రిల్ 16

నేడు ప్రారంభమైన గుల్హాతీ కమిషన్ సమావేశం యిచట 9 రోజుల పాటు సాగుతుంది. ఈ సమావేశంలో ఆంధ్ర, మద్రాసు, మైసూరు, మహారాష్ట్ర, ఒరిస్సా, మధ్యప్రదేశ్ రాష్ట్రాల ప్రతినిధులు కూడ పాల్గొంటున్నారు. కమిషన్ సాంకేతిక విషయాలను గూర్చి మాత్రం చర్చిస్తుందని, చర్చ వివిధ రాష్ట్రాల ప్రతినిధులతో విడి విడిగా, సంయుక్తంగా జరుగుతుందని శ్రీ గుల్హాతీ విలేఖరులకు తెలిపారు. పై రాష్ట్రాల చీఫ్ ఇంజనీర్లందరూ సమావేశంలో పాల్గొంటున్నారు.

### ఖహ్మానందరెడ్డి, మీర్ అహ్మద్ అలీఖాన్ జోనల్ కౌన్సిల్ సభ్యులుగ నియామకం

హైద్రాబాద్, ఏప్రిల్ 16

దక్షిణమండలం జోనల్ కౌన్సిల్ సభ్యులుగా ఆర్థిక మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిని, భవనాలు మరియు రహదారుల మంత్రి శ్రీ మీర్ అహమద్ అలీఖాన్‌ను ఆంధ్రప్రదేశ్ గవర్నర్ నామినేట్ చేశారని అధికార రీత్యా ప్రకటించబడింది.

### అలహాబాద్ కాల్పులపై విచారణ

ముఖ్యమంత్రి నిరాకరణపై ప్రతిపక్షీయుల వాకౌట్

లక్నో, ఏప్రిల్ 16

శనివారంరాత్రి అలహాబాద్ నగర పోలీసుయంత్రం పోలీసు జరిపిన కాల్పులపై విచారణ అవసరంలేదని ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సి.బి. గుప్త శాసనసభలో విరామతీర్మానానికి సమాధానమిస్తూ చెప్పారు.

ముఖ్యమంత్రి చర్యకు సమాధానమిచ్చేందుకై లేవగా ప్రతిపక్షసభ్యులందరూ వాకౌట్ జరిపారు.

ప్రభుత్వంవ్యాయవిచారణకు భయపడదని, అవసరమైనపుడు వ్యాయ విచారణ జరిపించిందని, ప్రస్తుత పరిస్థితిలో అట్టిదనవసరమని, శ్రీ గుప్త తెలియజేశారు. విరామ తీర్మానాన్ని అవసరమైతే మే 7న పోలింగ్ జరుగుతుంది.

### గోవాపై ఇండియా చర్యకు కెనెత్ కౌండా ప్రశంస

న్యూయార్క్, ఏప్రిల్ 16

గోవా విముక్తికై తీసుకున్న చర్యకు ప్రధాని శ్రీ నెహ్రూను ఉత్తర రొడీషియా యునైటెడ్ నేషనల్ ఇండిపెండెన్స్ పార్టీ అధ్యక్షుడు కెనెత్ కౌండా అభినందించాడు.

నిన్న ఇక్కడ జరిపిన ఆఫ్రికా స్వాతంత్ర్య దిన విద్యాసంలో మాట్లాడుతూ పోర్చుగీసు పాలనపట్ల ఇండియా ఎంతో సహనం చూపడమే గాక ఎంతటి కాంతానికి సహనానికైనా ఒక పరిమితికూడా ఉంటుందని తెలిపిందన్నాడు.

కెనెత్ కౌండా విశ్వరాజ్య సమితి పలు రాజ్యాల వ్యవహారాలపై ఏర్పాటుచేసిన 17 రాజ్యాల ప్రత్యేక కమిటీ ముందు అర్జీ దాఖలు చేసుకోవడానికి గత వారంలో న్యూయార్క్ వచ్చాడు.

ఆతడు నిన్నటి సమావేశంలో ఉత్తర రొడీషియా వ్యవహారాల్ని వివరిస్తూ రొడీషియా-న్యాసాలాండ్ ప్రధాని సర్ రాయ్ వెలెస్కీ చర్యల వల్ల ఫెడరేషన్‌లో ఇంకా రక్తపాతం తప్పదేమోనని కలవరపడుతున్నానన్నాడు. వెలెస్కీ ఉత్తర రొడీషియాలో ఎన్నికలు ఆపుచేయించాలని ప్రయత్నిస్తున్నాడని అతి ప్రమాద స్థితికి దారితీస్తుందనీ కౌండా అన్నాడు. తాను అహింసకే అంకితమై ఉన్నప్పటికీ సహనానికైనా మితి ఉంటుందని కెనెత్ కౌండా తెలిపాడు. ఈ సందర్భంగా గోవా విషయమై ఇండియా చర్యను ఆతడు ప్రస్తావించాడు.

# రాష్ట్రపతి పదవికి నాల్గు నామినేషన్లు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16

రాష్ట్రపతి పదవికి నేటి మధ్యాహ్నం 3 గంటలలోగా నామినేషన్‌లు దాఖలుచేయడానికి గడువు తీరిపోయినప్పటికి మొత్తం నలుగురు అభ్యర్థులు నామినేషన్‌లు దాఖలుచేశారు. ఉపరాష్ట్రపతి పదవికి ఇద్దరు పోటీకి నిలిచారు.

రాష్ట్రపతి పదవికి ప్రధాని నెహ్రూ తదితర ప్రముఖులంతా ప్రతిపాదింపబడిన డా॥ రాధాకృష్ణన్ నామినేషన్ కాగా దిగువ ముగ్గురుఅభ్యర్థులు నామినేషన్‌లు వేశారు: చౌధరి హరిరాం (లోహాట్, పంజాబ్), యమునా ప్రసాద్ త్రిశూలియా (బాలియా యు-పి-), శ్రీమతి సుమిత్రాదేవి (పాట్నా, బిహార్), వీరి ఇరువురూ వేరే నామినేషన్‌లు అందజేశారు. అయితే శ్రీమతి సుమిత్రాదేవి నామినేషన్ పత్రంపై ప్రతిపాదించే వారి పేర్లులేవు. శ్రీ త్రిశూలియా పేరును యు. పి. ఎం. ఎల్-ఏ-లు ఇరువురు ప్రతిపాదించి బలపరిచారు.

ఉపరాష్ట్రపతి పదవికి పోటీకి ఉన్నవారు డా॥ జాకిర్ హుసేన్, మాజీ ఎం. పి- శ్రీ ఎన్-పి- పామంతవిన్నా.

ఈ నామినేషన్ పత్రాల పరిశీలన 18వతేదీన జరుగుతుంది. ఏప్రిల్ 21 లోగా ఉపసంహరణలు జరగాలి. అవసరమయితే మే 7న పోలింగ్ జరుగుతుంది.

మునుపు రాష్ట్రపతి పదవికి పోటీ ఉండి ఉన్నప్పటికీ ఉపరాష్ట్రపతి పదవికి మాత్రం రెండుసార్లూ డా॥ రాధాకృష్ణన్ పోటీలేకుండా ఎన్నికయ్యారు.

కొత్తగా ఎన్నికయ్యే రాష్ట్రపతి ఉపరాష్ట్రపతులు మే 18న పదవులు స్వీకరిస్తారు

### ఫిల్లిక్లాత్, జనరల్ మిల్స్ కంపెనీకి 1.7 కోట్ల అమెరికా ఋణం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16

ఫిల్లిక్లాత్ మరియు జనరల్ మిల్స్ కంపెనీకి [illegible] మిలియన్ డాలర్ల (రు. 47 కోట్లు) ఋణాన్ని అమెరికా ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ కంపెనీ రాజస్థాన్ [illegible] దగ్గర స్థాపించనున్న [illegible] ఫ్యాక్టరీ నిర్మాణానికి వినియోగించే మారకద్రవ్యము కొరకు తీర్చుటకు పై ఋణంనిమిత్తం [illegible]

### పంచాయతీ రద్దు

హైద్రాబాదు, ఏప్రిల్ 16

విశాఖపట్నం జిల్లా, శృంగవరపు కోటతాలూకాలోని [illegible] గ్రామపంచాయతీని 1962 ఏప్రిల్ 23వ తేదీనుండిరద్దుచేసి 1962 ఏప్రిల్ 24 వ తేదీనుండి పునర్నిర్మించాలనీ పంచాయతీరాజ్యం కమిషనరు ఆదేశించారు.

### ప్రయాణభృతిని తీసుకోగూడదని కార్పొరేటర్ల నిర్ణయం

హైదరాబాద్, ఏప్రిల్ 16

మున్సిపల్ కార్పొరేషన్ సమావేశంలో పాల్గొన్నందుకు ప్రయాణ భృతిని తీసుకో గూడదని హైదరాబాదు కార్పొరేటర్లు నిర్ణయించుకున్నారు. మేయర్ కాలా రామమూర్తి వాయిదా సూచనపై యీ నిర్ణయం జరిగింది. ఇతరులకు కార్పొరేటర్లు సమావేశానికి వచ్చినందుకు రోజుకు రు 10 ప్రయాణ భృతిగా పొందేవారు

శ్రీ ఎం. రెడ్డి నేడు ఉదయం 6-30 గంటలకు లైలురేకి దోభీపేట మీదుగా శంకర్‌పల్లి వెళ్తారు.

తిరిగిమధ్యాహ్నం 2-30 గంటలకు హైద్రాబాదుకు తిరిగివస్తారు.

మళ్ళీ సాయంత్రం 6 గంటలకు లైలురేకి చేరుకుని తాలూకా సభ నామినేషన్ వెళ్ళి రాత్రి 10 గంటలకు హైద్రాబాదుకు తిరిగి వస్తారు.

# వైవిధ్యంలో ఏకత్వానికి ప్రతీక లోకసభ

## గురుతర బాధ్యతల సంస్మరణతో 3వ లోకసభ ప్రారంభం: ప్రమాణ స్వీకారోత్సవం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16

దేశ సంక్షేమానికీ తోడ్తో ప్రజాసంక్షేమానికీ గురుతర బాధ్యతలను స్వీకరిస్తున్న చరిత్రాత్మక తరుణానికి సూచకముగా నేడు సభ్యులందరూ మౌనము పాటిస్తూ వినమ్రులై నిలువబడిన కార్యక్రమముతో మూడవ లోకసభ సమావేశము ప్రారంభమైంది.

సరిగా 11 గంటలు కొట్టగానే మార్షల్ కాత్యాయనీ సభాపతి సేఠ్ గోవింద దాస్ ఆసనమును [illegible] సభ మార్షల్ ప్రకటించారు. [illegible] పట్ల గౌరవసూచకంగా సభ్యులంతా లేచి నిలువబడ్డారు.

సేఠ్ గోవిందదాస్ చిరకాలముగా కేంద్ర శాసనసభా సభ్యుడుగా అనేక సామాజికము గడించిన వ్యక్తి. ఆయన నిల్కు అచికిత్స ధరించి వచ్చారు. ఆయన మొదట హిందీలో తరువాత ఇంగ్లీషులో మూడవ లోకసభ [illegible] హించనున్న గురుతర చరిత్రాత్మక బాధ్యతలపట్ల స్మరణ పూర్వకముగా సభ్యులెల్లరూ నిలువ బడవలసిందిగా కోరారు

పిమ్మట సభ్యులు [illegible] కార్యక్రమము [illegible] మొదట్లో లోకసభా [illegible] నెహ్రూను ప్రమాణ [illegible] నిలువగానే హర్షధ్వనులు [illegible] గాయి. ప్రధాని శ్రీ నెహ్రూ [illegible] గమనపట్ల తన విశ్వాసాన్ని [illegible] తనూ పేర్కొని ప్రమాణము చేయగా కొందరు కేంద్రమంత్రులు దేవుని పేరిటగా ప్రమాణాలు చేశారు. ప్రధాని నెహ్రూ ప్రమాణ స్వీకారానంతరము అధ్యక్షునితో కరచాలనం చేసి లోకసభ రిజిస్టర్‌లో సంతకము చేశారు తర్వాత కేంద్రమంత్రులు ఇంగ్లీషు, హిందీ, తెలుగు, తమిళ భాషల్లో ప్రమాణాలు స్వీకరించారు శ్రీ బి. ఎస్. మూర్తి తెలుగులో శ్రీ సి. సుబ్రహ్మణ్యము, శ్రీమతి రాధా రమ రామచంద్రన్‌లు తమిళంలో ప్రమాణాలు స్వీకరించారు. పిమ్మట సభ్యులంతా అక్షరక్రమము ప్రకారం రాష్ట్రాల వారీగా - ముందు ఆంధ్రప్రదేశ్‌లో ప్రారంభించి-ప్రమాణాలు స్వీకరించి రిజిస్టర్‌లో సంతకాలు చేశారు. 7 సంవత్సరాలు స్పీకర్‌గా పనిచేసి యీసారి ముందు బెంచీలలో కూర్చొని ప్రమాణస్వీకారానికి లేచిన శ్రీ అనంత శయనమయ్యంగార్‌ను చూసి సభ్యులు హర్షధ్వనులు చేశారు శ్రీ అయ్యంగార్ ప్రమాణం స్వీకరించారేగాని త్వరలోనే రాజీనామాచేసి బిహార్ గవర్నర్ పదవిని స్వీకరించనున్నారు

ఒక అస్సాం సభ్యుడు ప్రమాణ స్వీకారానికి ముందు తాను ఎన్నికైనట్లు అధికార పత్రాలను ఒక గాజు ఫ్రేంలో ఉంచి లోకసభ కార్యదర్శికి అందజేయగా సభ్యులంతా కాసేపు వినోదముగా నవ్వుకున్నారు. కొందరు పాతసభ్యులు అధికార పత్రాలు తేవడము మరిచిపోయినా కూడా ప్రమాణం స్వీకరించ నిచ్చారు. బయట్నుగా ఉన్న మౌలానా హఫీజ్ రహమాన్ మాత్రము ముందుగానే ప్రమాణము చేకరించి ఇరువురు సభ్యుల సహాయముతో వెళ్ళిపోయారు.

నేడు ప్రేక్షకుల గ్యాలరీ క్రిక్కిరిసిపోయింది.

# రోడ్ రవాణా కార్పొరేషన్ ప్రావిడెంట్ ఫండు కాజేసిన ముఠా

## 7 గురు సభ్యులకు గానుముగ్గురి అరెస్టు

హైద్రాబాదు, ఏప్రిల్ 16

ప్రావిడెంటు ఫండు క్రింద ఆంధ్రప్రదేశ్ రోడ్ రవాణా కార్పొరేషన్ జమకట్టినడబ్బును కాజేయునట్టి ఘోరమైన కుట్ట ఒకటి నేడు నగరపోలీసు శాఖ దృష్టికి వచ్చింది.

కుట్టదారులు తప్పుడుడాకుమెంట్ల సమర్పించి దొంగసాక్ష్యాలతో మోసగించి యింతవరకు రు. 6,800 కాజేశారట పోలీసు పరిశోధన ఫలితంగా యీ మొత్తం యింకా పెరగవచ్చని భావించబడుచున్నది.

కుట్టదారుల ముఠాలో మొత్తము 7 గురికి గాను ఒక యు. డి. సి; ఒక ఎల్. డి. సి; మరొక వ్యక్తి అరెస్టు చేయబడ్డారు ఈమూడవవ్యక్తి సైకిల్ రిపేరర్ అని తెలిసింది.

ఈ సంస్థా ఉద్యోగంలో లేనివారి సహాయంతో డబ్బు కాజేసి వారికి కొంత ముట్టజెప్పేవారట పోలీసువారి శోధనలు సాగుచున్నవి. ఇట్టి పరిశోధనలు పూర్తియైనచో ఆశ్చర్యకరమైన అంశాలు తెలియగలవనిభావిస్తున్నారు.

.....

### రాజ్యసభ ఉపనాయకత్వానికి శ్రీమతి వయోలెట్ అల్వా

న్యూఢిల్లీ ఏప్రిల్ 16

మాజీ కేంద్ర ఉపమంత్రిణి శ్రీమతి వయోలెట్ అల్వా పేరు రాజ్యసభ ఉపనాయకత్వానికి ప్రతిపాదించబడింది

రాజ్యసభ నాయకుడు, కేంద్ర నీటిపారుదల, విద్యుచ్ఛక్తి మంత్రి హఫీజ్ మహమ్మద్ ఇబ్రాహిం ప్రతిపాదన నోటీసు నిచ్చారు.

ఏప్రిల్ 19న సభముందుకురానున్న యీ ప్రతిపాదనను డిప్యూటీ చీఫ్ విప్ ఆర్-ఎస్-దూగర్ బలపరుస్తారు

రాజ్యసభ మాజీ ఉపనాయకులు శ్రీ ఎస్-వి. కృష్ణమూర్తి రావు మొన్నటి యెన్నికలందు లోకసభకు ఎన్నికయ్యారు.

# విజయవాడ నుండి కాంగ్రెసు విజయం

## ఉపఎన్నిక ద్వారా మరోసారి విశాలాంధ్ర పత్రికా సంపాదకుని ఓటమి

విజయవాడ, ఏప్రిల్ 16

విజయవాడ దక్షిణ నియోజకవర్గంలో నిన్న జరిగిన ఉప ఎన్నికలో కాంగ్రెసు అభ్యర్థి డా॥ టి. వి. ఎస్. చలపతిరావు గెలిచారు. సమీప కమ్యూనిస్టు ప్రత్యర్థి విశాలాంధ్ర పత్రికా సంపాదకుడునగు శ్రీ కాట్రగడ్డ రాజగోపాలరావు కన్న ఆయనకు 2179 ఓట్లు ఎక్కువ వచ్చాయి.

కాగా విజయవాడ దక్షిణ నియోజకవర్గం స్థానం కాంగ్రెసు నిలుపుకున్నది మాజీ స్పీకర్ శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు మృతివల్ల ఏర్పడిన ఖాళీకి జరిగిన యీ ఉప ఎన్నికలో మొత్తం ముగ్గురు పోటీ చేశారు.

వివరాలు ఇవి:

ఓటర్ల సంఖ్య 81416, పోలైన ఓట్లు 45994 డా॥ టి. వి. ఎస్. చలపతిరావు (కాం): 8714. శ్రీ కాట్రగడ్డ రాజగోపాలరావు (కమ్యూ) 21680. శ్రీ ఎస్. వి. అప్పారావు గుప్త (ఇం) 818. చెల్లనిఓట్లు 427.

### నేడో, రేపో శ్రీ సంజీవయ్య తిరిగి రాక

హైద్రాబాదు, ఏప్రిల్ 16

పక్షం రోజుల నుండి ఢిల్లీలోనున్న ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య ఒకటిరెండురోజులలో తిరిగి రాగలరని వారి సన్నిహిత వర్గాల ద్వారా తెలిసింది శ్రీ సంజీవయ్య ఢిల్లీలో యింతవరకు రాదాపు అధిష్ఠానవర్గ సభ్యులందరినీ, ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూను కలిసి మంత్రివర్గంలో చేరకుండుటకు కారణాలను వివరించారట.

### ప్రయాణభృతిని తీసుకోగూడదని కార్పొరేటర్ల నిర్ణయం

హైదరాబాద్, ఏప్రిల్ 16

మున్సిపల్ కార్పొరేషన్ సమావేశంలో పాల్గొన్నందుకు ప్రయాణ భృతిని తీసుకో గూడదని హైదరాబాదు కార్పొరేటర్లు నిర్ణయించుకున్నారు. మేయర్ కాలా రామమూర్తి వాయిదా సూచనపై యీ నిర్ణయం జరిగింది. ఇతరులకు కార్పొరేటర్లు సమావేశానికి వచ్చినందుకు రోజుకు రు 10 ప్రయాణ భృతిగా పొందేవారు

శ్రీ ఎం. రెడ్డి నేడు ఉదయం 6-30 గంటలకు లైలురేకి దోభీపేట మీదుగా శంకర్‌పల్లి వెళ్తారు.

తిరిగిమధ్యాహ్నం 2-30 గంటలకు హైద్రాబాదుకు తిరిగివస్తారు.

మళ్ళీ సాయంత్రం 6 గంటలకు లైలురేకి చేరుకుని తాలూకా సభ నామినేషన్ వెళ్ళి రాత్రి 10 గంటలకు హైద్రాబాదుకు తిరిగి వస్తారు.

### ఢిల్లీకి శ్రీ ఐ. జె. నాయుడు ప్రయాణం

హైద్రాబాద్, ఏప్రిల్ 16

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పరిశ్రమల శాఖ కార్యదర్శి శ్రీ ఐ. జె. నాయుడు నేడు ఢిల్లీకి వెళ్లారు. లోహపు లోతను రాష్ట్రానికి కొంతవరకు పరిశీలించాల్సిన అవసరముందని వీరు భారత ప్రభుత్వానికి చెప్పుకొన్నారు కనుక లోహపు వస్తువుల డైరెక్టర్ ఇంతవరకే కలకత్తా వెళ్ళారు. వారు వాయుడుగారిని ఢిల్లీలో కలుసుకుంటారు.

## మీ పిల్లలను అదుపులో పెట్టండి

ఒక వేళ వారు పుస్తకమును 15 ఇంచుల ఎడముగా పెట్టి చదువు అభ్యాసముగలవారైనా లేక అధికముగా వంగి వ్రాయువారైనా మరియు దూరపు వస్తువులను కండ్లు చిట్లించి చూచువారైనా లేక దీపమును యెదురుగా పెట్టి చదువు వ్రాయువారైనా యీ పద్ధతులవల్ల కండ్ల చూపులకు నష్టము కలుగును. ఇట్టి పిల్లలకు కాళ్ళద్వీపం లేక పాలు అధికంగా వాడండి మరియు వెంటనే నేత్ర పరీక్షకుని చేతనైనా పరీక్ష చేయించండి.

మేనేజర్ షోరూం:

**డాక్టర్ లుఖ్మాన్**

(నేత్ర పరీక్షకులు)

**జనతా ఆప్టీషియన్**

నిజాంసాహిరోడ్.

ఫోన్: నెం. 5141 హైదరాబాద్.

స్త్రీలకు పర్దా యేర్పాటు కలదు.

కంటి జోడు కొను వారి నుంచి ఫీజు తీసుకొనబడదు.



## అమ్మకమునకు

1954 మోడల్ ల్యాండ్ రోవర్ కారును వజీర్ సుల్తాన్ టుబాకో కంపెనీ లిమిటెడ్ అజమాబాద్ - హైదరాబాద్-20 యందు పనిరోజులలో ఉ॥ 8-00 నుండి సా॥ 4-00 మధ్యన తనిఖీ చేసుకోవచ్చును. దరఖాస్తులు కంపెనీ అడ్రసుకు సీల్డు కవర్లలో వుంచి పైన "ల్యాండ్ రోవర్ APO: 8283 టెండర్" అని వ్రాసి 30-4-1962 లోపు అందునట్లు పంపవలెను. టెండర్లు ఫ్యాక్టరీ మెయిన్ గేటువద్ద వుంచబడిన టెండర్ బాక్సులోకూడా వేయవచ్చును.



## వధువు కావలెను

బి.ఎమ్ మోహన్ రెడ్డి వయస్సు 22 సం॥ నివాసం: హైదర్ గూడెం. మంచి భూవసతి. విద్యా యోగ్యతలు కలిగి చూపరియైనట్టి వారికి వర్ణభేదము లేనట్టి 15 - 17 సం॥ వయస్సులోపు గలిగిన వధువు కావలెను. అనాథాశ్రమములలో వున్న వారైనను పనికి వచ్చెదరు. వివరములకు:

బి. ఎమ్. మోహన్ రెడ్డి

తండ్రి: మల్లారెడ్డి

H. No. 1-1-హైదర్ గూడెం

P. O. జూబ్లీ పోస్టాఫీసు

హైదరాబాద్-2.



సెంట్రల్ రైల్వే

## నోటీసు

జాతీయాభివృద్ధి కార్యక్రమాలలో నిమగ్నమైవున్నట్టి సువ్యవస్థిత ప్రభుత్వ లేక ప్రభుత్వ అనుబంధ సంస్థలు, గ్రామ పరిశ్రమల కమిషన్ లేక పాఠశాలలు, హాస్టళ్ళు, ప్రజా సంస్థలు, మట్టి పాత్రలు లేక సున్నపు ఉత్పత్తిదారులనుండి అరఅంగుళములోపు పరిమాణముగల బొగ్గుగడ్డలుగల బొగ్గుబూడిద కొనుగోలుకై డివిజనల్ సూపరింటెండెంటు(వర్క్స్) సెంట్రల్ రైల్వే నికి దాఖాదు వారు దరఖాస్తులకోరుచున్నారు. ఈసంస్థలు తమబొగ్గుబూడిద అవసరముల గూర్చి జిల్లా ఆఫీసర్, ఎం.ఎల్.ఏ. లేక ఎం.పి. నుండి సర్టిఫికెట్లు గూడా దరఖాస్తులవెంట జతపరచుకోవచ్చును.

డివిజనల్ ఇంజనీరు నిర్దేశించు ప్రస్తుత రేట్లలో బొగ్గు బూడిద విక్రయించబడగలదు. వివిధ వేషనులలో ప్రోగయ్యే బొగ్గుబూడిద కుప్పలనుండి ఈ అమ్మకం జరుగుతుంది. కంట్రాక్టరు నిర్ణీత తేదీలోగా స్టేషన్ యార్డు నుండి బొగ్గు బూడిదను తీసుకొనివెళ్లాలి

1-5-1962 తేదీలోగా డివిజనల్ సూపరింటెండెంట్ (వర్క్స్) సెంట్రల్ రైల్వే నికింద్రాబాదుకు దరఖాస్తులు పంపుకోవలెను. అప్పటి వరకు ప్రోగగు బొగ్గు బూడిదను బట్టి ఆ దరఖాస్తులు పరిశీలించబడుతవి.

డివిజనల్ సూపరింటెండెంట్ (వర్క్స్) సెంట్రల్ రైల్వే నికింద్రాబాదు మండి ఏయే స్టేషనులలో కొద్ది మొత్తములలో ఈ బొగ్గుబూడిద లభ్యము కాగలదో వివరాలు తెలుసుకోవచ్చును.



విళంబినామ సం॥ చైత్ర శుక్ల తదియ రా॥ 2-6 ఉ॥ 9-6 ఆదివారం 7-18 మొ॥ 9-1 వరకు (శాలివాహన శకము: 27-1-1884) 17-4-1962 మంగళవారము


" అనఘ దేహంబుకంటె వేఱయినదేహి సూక్ష్మ రూపము శాస్త్రోక్త సుకృతములఁ బ్రశాంత జనములు గాంతురు సాధనముల నాదరింపరు దర్శనానంతరమున."

— భారతము (శాంతి)


# గోలకొండపత్రిక

ఫోన్. నెం. 35280

17 ఏప్రిల్ 1962

మంగళ వారము


## స్వర్గీయ మోక్షగుండం విశ్వేశ్వరయ్య

మూడు రోజుల క్రిందట బెంగుళూరులోని తమ స్వగృహంలో శతవృద్ధులు శ్రీ మోక్షగుండం విశ్వేశ్వరయ్యగారు దేహయాత్రను చాలించినారను వార్త సమస్త భారత దేశమును విచార సముద్రములో ముంచి వేసినది. ప్రపంచమునలు మూలల యందు మోక్షగుండం విశ్వేశ్వరయ్య గారి ప్రతిభా చంద్రికలు ప్రాకినంత దూరము యీ వార్త విషాదమును కలిగించగలదు. ప్రధాని శ్రీ జవహర్లాల్ తమ సానుభూతిసందేశములో అభిప్రాయపడినట్లు విశ్వేశ్వరయ్య గారి సుదీర్ఘ జీవితము మనకు యెంతో ఉత్సాహాన్ని, సంతోషాన్ని కలిగించగలదు. నూరు సంవత్సరాల నిండు జీవితములో ప్రతి క్షణమునకు ప్రత్యేకతను, విలువను కలిగించిన నిత్య చైతన్యవంతులు విశ్వేశ్వరయ్యగారు. ప్రపంచ ప్రఖ్యాత ఇంజనీరుగా, పరిపాలనా దక్షుడుగా, రాజకీయ వేత్తగా, ఆర్థిక ప్రణాళికా రచయితగా వివిధ రంగాలయందు బహుముఖమైన ప్రజ్ఞను ప్రదర్శించిన శ్రీ విశ్వేశ్వరయ్యగారు నవభారత స్మృతి పథంలో శాశ్వతముగా నిలచి పోగలరు.

శ్రీ విశ్వేశ్వరయ్యగారి జీవితము పూలపానుపు వంటిది కాదు. జీవితాంతము నియమ నిష్ఠలతో కఠోరమైన తపస్సును గావించినారువారు. చిన్నతనాడు పదిహేను సంవత్సరాలైనను నిండక మునుపే తండ్రి మరణించినారు. బీదరికానికి భయపడి పారిపోకుండా తమ సునిశితమైన బుద్ధితో పెద్దలను మెప్పించి ఉన్నత విద్యావకాశాలను సంపాదించుకొన్న దృఢచిత్తులు శ్రీ విశ్వేశ్వరయ్యగారు. ఇంజనీరుగా జీవితమును ప్రారంభించి, ఇంజనీరింగ్ అంతు తెలుసుకొని అందులో అనేకములైన ప్రయోగాలు చేసిన ఘనత మోక్షగుండం వారిది. దేశదేశాలవారు క్లిష్టమైన సాంకేతిక విషయాలలో విశ్వేశ్వరయ్యగారి సలహాలను తీసికొనిన నిదర్శనాలున్నవి.

భారత దేశములోని ప్రతి యొక ప్రాంతానికి యేదో యొక రూపమున విశ్వేశ్వరయ్యగారి సేవాభాగ్యము లభించినది. విశేషించి హైదరాబాదీయులకు మోక్షగుండం వారు మిక్కిలి ఆప్తులని చెప్పనచ్చును. మూసీ వరదలు హైదరాబాదును ముంచెత్తినపుడు ఆపద్బాంధవులుగా విశ్వేశ్వరయ్యగారు ఆదుకొన్నారు. నేటి హైదరాబాదు నగరము, ఉస్మాన్ సాగరము, హిమాయత్ సాగరము విశ్వేశ్వరయ్యగారి సాంకేతిక ఊహజనితమైనట్టివి; వారి ప్రజ్ఞాపాటవానికి యివి మచ్చుతునకలవంటి సజీవ చిహ్నాలు. హైదరాబాదీయుల హృదయాలలో విశ్వేశ్వరయ్యగారు సర్వదా నిలచిపోగలరు.

మైసూరు రాష్ట్రమునకు దివానుగా పనిచేసి నూతన మైసూరు నిర్మాణానికి ఆర్థిక, పారిశ్రామిక, వైజ్ఞానిక, వ్యావసాయిక రంగాలలో కొత్తపుంతలను యేర్పరచిన వారుగా విశ్వేశ్వరయ్యగారు యశస్సును పొందినారు. కాని విశ్వేశ్వరయ్యగారి కార్యక్రమాలను జాగ్రత్తగా పరిశీలించినచో అవి మిక్కిలి విస్తృతమైనవను సత్యము స్పష్టముకాగలదు. నవ భారత నిర్మాణానికి, పారిశ్రామిక భారతదేశానికి శ్రీ విశ్వేశ్వరయ్యగారు పథకాలను సిద్ధముచేసి ప్రాతిపదిక స్వరూపమును కలిగించినారు. అందుచేతనే 1955 లో భారత ప్రభుత్వము వారిని 'భారత రత్న' బిరుదముతో సన్మానించి గౌరవించినది. భారత రత్నముగా అజరామరమైన కీర్తిని బడసిన విశ్వేశ్వరయ్యగారిఆత్మ శాంతిని పొందగలదనిఆశించుచున్నాము,

## అలహాబాద్ కాల్పులపై న్యాయ విచారణ

8 మంది ఎం. పి. ల అభ్యర్థన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16

శనివారమునాడు అలహాబాద్‌లో జరిగిన కాల్పులపై న్యాయవిచారణ జరిపించాలని పార్లమెంటులోని 8 మందిసభ్యులు నేడొకప్రకటనచేశారు.

ఈ ప్రకటనపై లోకసభ కమ్యూనిస్టు వర్గ నాయకుడు శ్రీ ఎ. కె. గోపాలన్, ప్రొ॥ హీరేన్ ముఖర్జీ, ఇంద్రజిత్‌గుప్త, భూపేష్‌గుప్త, రేణుచక్రవర్తి, ఎస్.ఎం. బెనర్జీ, బైజనాథ్ సింగ్, సర్దూరాంధేలు సంతకాలు చేశారు చనిపోయినవారు లేదా గాయపడినవారి కుటుంబాలకు నష్టపరిహారము ఇవ్వాలనికూడా వీరు కోరారు.

## రాజస్థాన్ గవర్నర్‌గా డా॥ సంపూర్ణానంద్ పదవీ స్వీకారం

జైపూర్, ఏప్రిల్ 16

ఈ ఉదయము డా॥సంపూర్ణానంద్ రాజస్థాన్ గవర్నర్ పదవీ ప్రమాణాన్ని స్వీకరించారు. రాజభవన్‌లో యీప్రమాణ స్వీకారోత్సవాన్ని రాజస్థాన్ ఛీఫ్ జస్టిస్ శ్రీ అనవాల్ నిర్వహించారు ముఖ్యమంత్రి శ్రీ సుఖాడియా ఇతర మంత్రులు ప్రముఖ అధికారులు హాజరయ్యారు.

ప్రమాణ స్వీకారానంతరము 17 శతఘ్నులు ప్రేల్చబడ్డాయి. పోలీసు దళము గౌరవవందనం సమర్పించింది.

ఈ ఉదయమే ఆయన లక్నోనుండి రైలులో ఇక్కడికి వచ్చారు.

## డా॥ చెన్నారెడ్డి ఆరోగ్యం

ఉస్మానియా ఆసుపత్రిలో చేరిక

హైదరాబాద్, ఏప్రిల్ 16

రాష్ట్ర ప్లానింగ్ మంత్రి డా॥ ఎం. చెన్నారెడ్డి వైద్యుల పరిశీలనకయి నేడు ఉస్మానియా జనరల్ ఆసుపత్రిలో చేరారు డా॥ చెన్నారెడ్డి కొత్త గూడెంలో ఆరోగ్యానికి గురయ్యారు. రెండురోజులు అక్కడే వారికి ఆసుపత్రిలో చికిత్సపొంది హైదరాబాదుకు వచ్చిన తర్వాత నేడు ఉస్మానియా ఆసుపత్రిలో చేరారు

.....

## ఎం. పి. గా శ్రీ కె. సంతానం

మద్రాసు, ఏప్రిల్ 16

ఇటీవలి ఎన్నికల్లో మద్రాసుశాసనసభకు ఎన్నికయిన రాజ్యసభ సభ్యుడు శ్రీ వి పరమేశ్వరన్ భాళీలో రెండో హైకోర్టు కమిషన్ అధ్యక్షుడు ప్రస్తుత రాజ్యసభా సభ్యుడుగల శ్రీ కె. సంతానం పోటీలేకుండా మద్రాసీ శాసనసభా నియోజక వర్గం నుండి ఎన్నికయినారు.

# కౌలుదారీ, రెంట్ కంట్రోల్ వివాదాలు

## రెవెన్యూ అధికార్లకు పరిష్కార అధికారాన్ని ఇవ్వడంపై న్యాయశాఖమంత్రి సమర్థన

కరీంనగర్, ఏప్రిల్ 16

కౌలుదారీ మరియు రెంట్ కంట్రోల్ చట్టాలను అనుసరించి ఉత్పన్నమయ్యే వివాదాలలో న్యాయాన్ని కలిగించడానికై అధికార్లకు న్యాయనిర్వహణాధికారాన్ని ఇవ్వడం సముచితమైన చర్యయే అని రాష్ట్ర సమాచార న్యాయశాఖ మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ప్రభుత్వ విధానాన్ని సమర్థించారు.

కౌలుదారీవివాదాలకు ఇతరసివిల్ వివాదాలకు భేదం ఉన్నదని యిరిగేషన్ అధికారులకు అప్పగించి యీ రకపు వివాదాల పరిష్కరించే అధికారాన్ని రెవెన్యూ ఆఫీసర్లకు ఇవ్వడం వల్ల సంతృప్తికరమయిన ఫలితాలు కలుగుతున్నాయని ప్రస్తుతానుభవం వల్ల స్పష్టమవుతున్నదని వీరు తెలిపారు. అయితే ప్రస్తుతవిధానం మార్చవలసి ఉన్నదని న్యాయవాదులు ప్రభుత్వానికి నచ్చచెప్పగలిగే పక్షములో ఈ అంశం పునఃపరిశీలింపబడగలదని అదీకాక ఏమయినా అన్యాయంజరిగే పక్షంలో పరిదిద్దడానికి హైకోర్టు ఉండనేఉన్నదన్నారు న్యాయశాఖా మంత్రి.

కరీంనగర్ న్యాయవాదుల సమావేశములో ప్రసంగిస్తూ రాష్ట్రన్యాయశాఖా మంత్రి సివిల్ కేసులలో అర్హమయినచారికి రు. 200వరకు సహాయం చేయడానికి కలెక్టర్‌కు ప్రభుత్వము అధికారాన్ని ఇచ్చిందని ప్రతిసంవత్సరం ఈ నిమిత్తమయి వెయ్యిరూపాయల చొప్పున కలక్టర్ ఆధీనములో ఉంచబడుతున్నాయని క్రిమినల్ కేసులలో బీదప్రజలకు ప్రభుత్వం న్యాయ సహాయాన్ని కలుగచేస్తూనే ఉన్నదని వివరించారు

అంధ్రా కోర్టుఫీజుచట్టాన్ని సవరించవలెనన్న న్యాయవాద సంఘపు కోర్కెను విస్తారమైన కోర్టుఫీజురేట్ల పునర్ వ్యవస్థీకరణను ప్రభుత్వం అనంతరామన్ కమిటీ సిఫారసుల ననుసరించి భూమిశిస్తురేట్ల పునర్ వ్యవస్థీకరణకు పూనుకుంటున్నటులే ఇదిగూడా అవసరమేనన్న అభిప్రాయాన్ని శ్రీ వి. వి. నరసింహారావు వ్యక్తీకరించారు.

కోర్టుఫీజు ఆదాయంవల్ల ప్రభుత్వం లాభాల గడిస్తున్నదని తలచరాదని న్యాయ పరిపాలనపై ప్రభుత్వము ఖర్చుచేసే మొత్తంతో పోల్చిచూచిన కోర్టుఫీజు స్వల్పాతిస్వల్ప మన్నారు.

.....

## సమాజంలోని అన్ని వర్గాల సమానాభివృద్ధి

కాంగ్రెసు ప్రభుత్వాభిమతమని

డా॥ లక్ష్మీనరసయ్య ఉద్ఘాటన

హైదరాబాద్, ఏప్రిల్ 16

సామ్యవాద సమాజ ఉద్దేశాలకనుగుణముగా సమాజములోని అన్ని వర్గాలు సమానాభివృద్ధి చెందాలనదే కాంగ్రెసు ప్రభుత్వాభిమతమని లఘుపరిశ్రమలమంత్రి డా॥ ఎం. ఎస్. లక్ష్మీనరసయ్య ఉద్ఘాటించారు.

నిన్నిచట ఆంధ్రప్రదేశ్ ముదిరాజ్ మహాసభాధ్వర్యమున జరిగిన సన్మానమునకు సమాధానమిస్తూ వెనుకబడిన తరగతులు తమకు ప్రత్యేకరక్షణలను కోరుటలో తప్పులేదని, పండ్లతరబడి వెనుకబడిన తరగతుల వారు అణచబడ్డారని, దేశములో వీరి జనాభా 70 శాతం మేరకున్నందు కనుక వెనుకబడిన తరగతులవారి అభివృద్ధి జరుగకున్న దేశాభివృద్ధికూడ జరుగనప్పేనని డా॥ లక్ష్మీనరసయ్య అన్నారు.

పెక్కు గ్రామాలలో ముదిరాజుల పరిస్థితి హరిజనులకన్నా మెరుగుగా లేదు. కనుక వారి పురోభివృద్ధికయి నాయకులు పాటుపడాలని మంత్రి అభ్యర్థించారు.

ముదిరాజ సభాధ్యక్షులు శ్రీ ఎస్. పోచయ్య ఉపన్యసిస్తూ మంత్రివదిని సలంకరించినందుకు డా॥ లక్ష్మీనరసయ్యను అభినందించారు. శ్రీయుతులు కె. ఎస్. నారాయణ, రంగదాసు, శ్రీమతి ఆనందాదేవిగారలను కూడ శాసనసభ కెన్నికయినందుకు వారు అభినందించారు శ్రీసంజీవరెడ్డిమంత్రి వర్గంవారు వెనుకబడిన తరగతులు, ముదిరాజుల సమస్యలను సానుభూతితో పరిష్కరిస్తారని ఆశించారు.

ముదిరాజ్ మహాసభ ప్రధానకార్యదర్శి శ్రీ కె. నారాయణరావు అడ్వొకేటు ముదిరాజుల చరిత్రను క్లుప్తముగా వివరించారు. శ్రీయుతులు వి. వెంకటస్వామి, ఎం. బాలరాం, పులి అయిలయ్యగారలు కూడ ఉపన్యసించారు.

అంతకుముందు మంత్రిని, నూతన ఎం. ఏ.లను పలుపుష్పమాలలతో వలంకరించారు.

## సహజవాయువు బావులనుండి మంటలు

తూర్పు పాకిస్తాన్‌లో పలువురికి ప్రమాదాలు

ఢాకా, ఏప్రిల్ 16

ఫరీద్‌పూర్‌కు రెండుమైళ్ళదూరంలో ఉన్న బిల్మామద్‌పూర్ గ్రామం వద్ద 90 అడుగుల గొయ్యి నుండి వెల్వడుతున్న సహజవాయువుమంటలు మండడం ప్రారంభించి గొట్టపుబావుల నిర్మాణంలో ఉన్నవారిని భయభ్రాంతులుల్ని చేస్తున్నది. ఈ మంటలవల్ల ఒకరు తీవ్రంగా గాయపడ్డారు. ఆ బావి సమీపాన నివసిస్తున్నవారు సురక్షిత ప్రాంతాలకు వెళ్ళిపోతున్నారు. ఈ మంటలు గత శుక్రవారంనాడు ప్రారంభమై యింకా మండుతున్నాయి.

క్రిందటినెలలో యిదే సమయంలో సుర్మైమాన్‌పూర్ వద్ద కూడా ఇలాగే బావిలోనుండి మంటలువచ్చి 68 మంది చనిపోయారు. మొత్తం గ్రామమంతా భాళీచేయాల్సి వచ్చిందని ఆబావినుండి మంటలు ఇప్పటికీవస్తూనే ఉన్నాయనీ తెలుస్తున్నది.

.....

## ముస్లిం రజకుడు వెనుకబడిన వ్యక్తియా?

కాదని ప్రభుత్వ వివరణ

హైదరాబాద్, ఏప్రిల్ 16

రజకవృత్తిలో ఉన్న ముస్లిం ఎవరయినా ఉంటే అతడు వెనుకబడిన తరగతికి చెందిన వాడవుతాడా కాడా అన్న ప్రశ్న ప్రభుత్వానికి ఎదురై అతడు వెనుకబడిన తరగతి వ్యక్తికాడని తేల్చబడింది

సహకార సంఘాల డిప్యూటీ రిజిస్ట్రార్ ఒకరు తాను ముస్లిం రజకుడనని ప్రకటించారు. ఆ సమస్య ప్రభుత్వానికి నివేదించబడింది.

తర్వాత ఒక జి. ఓ. ద్వారా యీ సమస్య పరిష్కారమైంది.

## నానాత్వంలో ఏకత్వం

రేడియో సాహితీ సమ్మేళనంలో గోపాల్ రెడ్డి ఉద్బోధ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16

మన సంస్కృతి, భాష భిన్నత్వాలను కలిగియున్నా జాతీయ, భావ సమైక్యతా సాధనకు వినూత్న ఐక్యతా భావాన్ని అభివృద్ధి పరచుకొనుట అతి ముఖ్యమని నిన్న నిచట 7వ రేడియో సాహిత్య సమ్మేళనాన్ని ప్రారంభిస్తూ కేంద్ర సమాచార, ప్రసార మంత్రి డా॥ బి. గోపాల్ రెడ్డి అన్నారు.

13 భారతీయ భాషలకు చెందిన 124 గురు రచయితలు యీ సమావేశంలో పాల్గొంటున్నారు. "అంతర్ భాషీయ అవగాహన" అను నంశంపై రెండురోజులు చర్చ సాగుతుంది. యింతవరకు యీ విషయంలో సాధించినపనులు సమీక్షించబడతాయి

రచయితలుసంకుచితభావాలను విడనాడి జాతీయ, భావసమైక్యతకు కృషి చేయాల్సిన అవసరముందని, భారతీయ కళ, సంస్కృతిని సుసంపన్నం చేయాలని డా॥ గోపాల్ రెడ్డి కోరారు.

జాతీయ సమైక్యత, అంతర్ భాషల అవగాహన అవసరమైంతైనా యుండి. ఈ సమస్యలపై ప్రాంతీయ దురభిమానాలుకూడవు. సమస్యలను బాగా చర్చించి రచయితలు తమ రచనల ద్వారా మానవత్వాన్ని, సహనమును బోధించాలని ఆయన కోరారు.

మన సంస్కృతి, సంప్రదాయాలు అన్నీ మనభాషలపై నాధారపడినవేనని ఆయన చెప్పారు. భారతీయ సంస్కృతి అన్నిభాషల కూడలి. హిందీ రాష్ట్రీయభాష. అయినా హిందీవారు యితర భాషలను కూడ నేర్చుకొని హిందీగ్రంథాలను అట్టిభాషలలోకి యితరభాషల గ్రంథాలను హిందీలోకి అనువదించాలని మంత్రి కోరారు. వివిధ కళాశాలలలో పాఠశాలలలో ప్రాంతీయ భాషలద్వారా బోధనను ప్రారంభించాలని ఆయన గ్రాంట్సు కమిషన్‌ను కోరారు.

## బెల్‌గ్రేడ్‌కు గ్రోమికోరాక

బెల్‌గ్రేడ్, ఏప్రిల్ 16

రష్యా విదేశాంగ మంత్రి ఆండ్రి గ్రోమికో నేడువిమానంలోఐదుదినాల అధికారపర్యటనపై ఇక్కడికివచ్చాడు. గత నాల్గున్నర సంవత్సరాలుగా యుగోస్లావియాకు ప్రముఖ రష్యా నాయకులు ఎవరయినా వస్తారే రావడం ఇదేప్రథమం.

# స్టేట్ మంత్రులు, డిప్యూటీ మంత్రుల ప్రమాణ స్వీకారోత్సవం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16

కేంద్రమంత్రివర్గంలో స్టేట్ మంత్రులు, డిప్యూటీ మంత్రులుగా నియమింపబడిన పదహారుగురు నేడు రాష్ట్రపతి భవనంలో రాష్ట్రపతిచే ప్రమాణ స్వీకారం చేయించబడినారు. ఈ పదహారుగురిలో పదిహేనుమంది గత శనివారము నియమింపబడినవారు. మిగతా ఒక్కరు పూర్వమే నియమింపబడిన స్టేట్ మంత్రి మనుభాయిషా.

ఆతర్వాత రాష్ట్రపతి లోకసభ సభ్యుడగు సేట్ గోవిందదాస్ చేతాజ్యాంగం వల్ల విశ్వాసాన్ని ప్రకటింప చేస్తూ ప్రమాణ స్వీకారాన్ని చేయించారు. లోకసభస్పీకర్ ఎన్నుకొనబడేవరకు సేట్ గోవిందదాస్ స్పీకర్ బాధ్యతల నిర్వర్తించడానికి రాష్ట్రపతిచే నియమింపబడినవాడు.

నేడుప్రమాణస్వీకారముచేసిన పదహారుగురిలో పదిమంది ఇంగ్లీషులోను ఆరుగురు హిందీలోను ప్రమాణ స్వీకారము చేశారు ఈ ప్రమాణస్వీకారోత్సవానికి ప్రధాని ఇతర క్యాబినెట్ మంత్రులు హాజరయినారు

...—

## మహిళాభ్యుదయ కృషి అవశ్యకత

శాలిబండా మహిళాసమావేశంలో ఉద్బోధ

హైద్రాబాదు, ఏప్రిల్ 16

శాలిబండా పరిసర ప్రాంతాలనుండి మహిళాభ్యుదయాన్ని కాంక్షించి మహిళలు 15 వ తేదీన సమావేశమైనారు. ఈ సమావేశమునకు శ్రీమతి సుశీలాదేవి విద్యాలంకృత అధ్యక్షత వహించారు. ప్రత్యేక ఆహ్వానముపై రాష్ట్ర నారీరక్షక సమితి అధ్యక్షురాలు, కుమారి రాధాకృష్ణ హాజరైనారు.

కుమారి రాధాకృష్ణమాట్లాడుతూ దేశములో వెనుకబడియున్న స్త్రీల అభ్యుదయానికి కృషి ఎంతో అత్యవసరమని స్త్రీలలోని అజ్ఞానాన్ని తొలగించాలని ముఖ్యముగా పతితస్త్రీలను అవాధలను మంచిమార్గములో పెట్టటానికి ప్రత్యేకకృషి జరగాలని తెలిపారు. పిల్లలను సరిదిద్దడములో తల్లిదండ్రులు ప్రత్యేకశ్రద్ధ తీసుకోవాలని కుటుంబ నియంత్రణ ప్రాధాన్యమును అంగీకరించాలనికూడా ఆమె ఉద్ఘాటించారు.

కష్టజీవి మహిళాసంఘము అధ్యక్షురాలు శ్రీమతి బ్రిజ్‌రాణి గౌడ్ మాట్లాడుతూ దేశములో స్త్రీలు వెనుకబడటానికి ప్రధాన కారణము మధ్యయుగాలనాటి ఆవశేషాలు వెనుకబడిన దురాచారాలు సంప్రదాయాలు ఈనాటికీ మిగిలిఉండటమేనని ప్రజాస్వామ్యపు ఈరోజుల్లోకూడ స్త్రీలు సహజసమాన స్థానము పొందలేకున్నారని పేర్కొన్నారు.

శ్రీమతి దేవిరాణి సన్నేనామాట్లాడుతూ కుటీర పరిశ్రమలను ప్రోత్సహించి స్త్రీలకు ఉపాధి కల్పించాలని క్రమంగా వారిని చైతన్యవంతులను చేస్తూ అభ్యుదయపథాన నడిపించాలని విజ్ఞప్తి చేశారు.

శ్రీమతి విద్యాలంకృత మాట్లాడుతూ పూర్వము విజ్ఞాన ప్రతిభకు నిదర్శనముగా సరస్వతీ బిరుదము కుటుంబ సౌభాగ్యానికి స్త్రీకున్న ప్రత్యేక స్థానమునకు నిదర్శనముగా లక్ష్మీబిరుదము వీరత్వానికి సాక్ష్యముగా దుర్గాబిరుదమును స్త్రీపొందినదని స్త్రీ ఔన్నత్యముమీదనే కుటుంబ గౌరవం తద్వారా దేశగౌరవాభ్యుదయాలు ఆధారపడి యుంటాయనే సత్యాన్ని దేశమంతా గుర్తించునట్లు కృషి చేయాలని వక్కాణించారు.

శ్రీమతి బ్రిజ్‌రాణిగౌడ్ ధన్యవాదాలర్పించారు.

---

రాష్ట్రఎక్సయిజుఅధికారులు, రాష్ట్ర గీత పారిశ్రామిక సంఘ ప్రతినిధుల సమావేశ మొకటి ఏర్పాటై గీత కార్మికుల సమస్యలను గురించి చర్చించాలని రాష్ట్ర గీత పారిశ్రామిక సంఘాధ్యక్షుడు శ్రీ గౌతు లచ్చన్న కోరుతూ ఒక మెమోరాండాన్ని రాష్ట్ర మద్యనిషేధ మంత్రి శ్రీ ఎం. ఆర్. అప్పారావుకు అందజేశారు.

## సెప్టెంబరు 7 లోగా విజయవాడ మునిసిపల్ ఎన్నికలు

### కొత్తబిల్లులో విపరీతపు పన్నుల విధింపును అరికట్టే ప్రతిపాదన: మంత్రి శ్రీవెంకట్రాయ్యవెల్లడి

(గోలకొండ పత్రిక ప్రతినిధి)

విజయవాడ, ఏప్రిల్ 16

ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని మునిసిపాల్టీలకు పదవీకాలము రెండు సంవత్సరాలపాటు పెంచడానికి ప్రభుత్వము వచ్చే శాసనసభలో ఒక బిల్లును ప్రవేశపెట్టగలదని శ్రీ ఆలపాటి వెంకటరామయ్య గత వారములో ఇక్కడ తెలియజేశారు.

దాదాపు అన్ని మునిసిపాల్టీలకూ ఆగస్టు నెలలో ఎన్నికలు జరగాలి సెప్టెంబరు 1వ తేదీకి కొత్త కౌన్సిళ్ళు ఏర్పాటు చేయవలసి ఉన్నది.

కాని మునిసిపాల్టీల పరిపాలనా సంబంధమైన సమగ్ర శాసనము ఒకటి సంకల్పించిన కారణముగా ఆశాసనం క్షుణ్ణంగా చర్చించడానికి వీలుగా ఎన్నికలు వాయిదా వేయడము ఉచితమని తాను భావిస్తున్నానని శ్రీ వెంకటరామయ్య అన్నారు

విజయవాడ మునిసిపాల్టీ విషయం ప్రస్తావించి సెప్టెంబర్ 7వ తేదీలోగా ఎన్నికలు జరిపించగలనన్నారు.

విపరీతముగా పన్నులు పెరిగినవని చెప్పగా పన్నుల విధింపు అధికార్లు పన్నులను విపరీతముగా నిర్ణయించారనీ తాను ప్రవేశపెట్టే బిల్లులో తగిన రక్షణలు కలుగ జేయగలననీ ఆయన అన్నారు

కేటీ పేయర్ల సంఘము తరపున శ్రీయుతులు ఎం. వి. శివశర్మ, బి. హన్మంతరావు, మల్లెల శ్రీరామమూర్తి, బొడ్డపాటిసుబ్బారావు, ఎం. హరినారాయణ, పి. సుబ్రహ్మణ్యం ప్రభృతులు మంత్రిని కలుసుకొని మెమోరాండము సమర్పించారు.

### మంచినీటి సరఫరా అభివృద్ధి

విజయవాడలో ఏప్రిల్ 25 నాటికి మంచినీటి సరఫరా పరిస్థితి మెరుగుకాగలదని అప్పటికి కొత్తగా ఏర్పాటు చేసిన గొట్టపుబావులనుండి నీరుసమృద్ధిగా కాగలదని కూడా రాష్ట్ర మునిసిపల్ వ్యవహారాలమంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య యీ సందర్భముగా తెలియజేశారు.

ఆయన విజయవాడలో ప్రజలకు సౌకర్యాలను ఎక్కువ చేసేందుకు రూపొందించిన అనేక పథకాలను ప్రస్తావించారు. నగరములో మురుగునీటిపారుదల పథకము త్వరితగతిని అమలు జరుపగలమని హామీ ఇచ్చారు.

మంత్రి మీర్ అహ్మద్ అలీఖాన్ మాట్లాడుతూ, ఉర్దూను అధికార భాషగా గుర్తించడముద్వారా రాష్ట్ర ప్రభుత్వము మైనారిటీ వర్గాలను గుర్తించి, అందరికీ ఆదర్శప్రాయమైంది అన్నారు

## ఉత్సాహంగాకన్పించిన ప్రధాని నెహ్రూ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16

కేంద్ర స్టేట్ మంత్రులు డిప్యూటీ మంత్రుల ప్రమాణ స్వీకారోత్సవానికి వచ్చినప్పుడు ప్రధాని నెహ్రూ నేటి ఉదయం ఆరోగ్యంగా ఉత్సాహంగా కన్పించారు. పదహారురోజుల క్రితం జబ్బునపడినతర్వాత నెహ్రూ తమఇంటినుండి బయటికి వెళ్ళడం ఇది రెండవసారి.

నెహ్రూ రాష్ట్రపతి భవనానికి ప్రమాణస్వీకార కార్యక్రమానికి మూడు నాల్గు నిముషాలు ముందుగానేవచ్చి అక్కడ ఉన్నవారిని కలసి యథాలాపంగా మాట్లాడారు.

...—

## మహారాష్ట్ర గవర్నర్ డా॥ సి. సుబ్బరాయన్

బొంబాయి, ఏప్రిల్ 16

మహారాష్ట్రకు గవర్నర్‌గా నియమింపబడిన డాక్టర్ సి సుబ్బరాయన్ నేటిఉదయం ఇక్కడికి ఢిల్లీనుండి ఫ్రాంటియర్ మెయిల్‌లో వచ్చాడు.

సుహారాష్ట్ర ముఖ్యమంత్రి వై. బి చ్యవన్ బొంబాయి మేయర్ డాక్టర్ నాగిన్ దాస్ ఎస్. షా బొంబాయి షరీఫ్ ప్రాంక్ మోరెస్ రాష్ట్రమంత్రులు బొంబాయిలోని మూడు సైనికవిభాగాల అధిపతులు శ్రీ సుబ్బరాయన్‌కు స్వాగతం చెప్పారు.

డాక్టర్ సుబ్బరాయన్ బొంబాయి సెంట్రల్ రైల్వేస్టేషన్ నుండి రాజ్‌భవన్‌కు వెళ్ళిపోయారు ఈ సాయంత్రము వీరు ప్రమాణ స్వీకారంకూడ చేశారు.

## బేకరి చిమ్నీకూలి 11 గురిమృతి

బొంబాయి, ఏప్రిల్ 16

బొంబాయిలో గ్రాండ్ రోడ్ రైల్వేస్టేషన్ సమీపంలో రెండంతస్తుల భవనంలోగల బేకరియొక్క 60 అడుగుల సిమెంట్ కాంక్రీట్ చిమ్నీకూలి పడగొండుగురు చనిపోయారు. వీరిలో 80 సంవత్సరాల ముదుసలి వాలుగు సంవత్సరాలలోపు ముగ్గురు పిల్లలు ఉన్నారు వీరుకాక మరో నొమ్మిదిమంది గాయపడినారు. గాయపడినవారిలో ఆరుగురు ఆస్పత్రిలో చేర్పబడినారు.

# తటస్థ దేశాల శాస్త్రజ్ఞులతో అంతర్జాతీయ సంఘం

## జెనీవా సమావేశానికి తటస్థర

మెసర్స్ కల్వసూర్యనారాయణ

ఉస్మాన్‌గంజ్ అండ్ కమిషన్ ఏజంటు
ఫోన్ నెం. 4412

హైదరాబాద్, ఏప్రిల్ 16
(క్వింటల్ ధరలు)

| | |
|---|---|
| (క్వింటల్ అంటే 100 కిలోగ్రాములు) | |
| పాలకుర్కులు బియ్యం | 55-00 58-00 |
| గుజ్జలు | 59-00 60-00 |
| నెం. 19 నెంబర్లు | 54-00 58-00 |
| దొడ్డు బియ్యం | 51-00 54-00 |
| గర్కులు | 54-00 55-00 |

## చెవిటివారికి కొత్త పరికరం

లండన్, ఏప్రిల్ 16

చెవిటివారికి ఈ వయోగవడే శ్రవణ పరికరాలు-చాలా చిన్నవిగా తయారవుతున్నవి. అసలు బయటికి కనిపించని శ్రవణ పరికరమును తయారు చేయవచ్చునని రాయల్ వైమానిక దళానికి చెందిన ఫ్రాన్సిస్ బెర్‌ట్రాండ్ కనిపెట్టారు. చిన్న శబ్ద విస్తరణ పరికరాన్ని చెవిటివారి జోటిలో ఒక వంటికి అమర్చితే వారికి ధ్వని బాగా వినిపించుతుందని అంటున్నారు.

ఈ సిద్ధాంతమును తోటి ఉద్యోగులకు ఇదివరకే ఋజువుచేసి చూపించారు ఆయన. వార్విచ్‌లోని విద్యార్థులలో కొంచెం చెవిటివారికి ఇటువంటి పరికరము అమర్చి ప్రయోగాలు జరుపుతున్నారు. ఇప్పుడుస్కాడ్రన్ లీడర్ బెర్‌ట్రాండ్ ఇట్లా చెప్పారు: "అనవసరపు ఆశలకు ఆస్కారం ఇవ్వదలచలేదు. ఈ పద్ధతిలో రేడియో ప్రసారాలను వినగలిగాను కనుక ఇది పనిచేస్తుందనుకుంటున్నాను. చాలా కాలముగాఉన్న ఆలోచనను ఇప్పటికి అమలుజరపగలిగాను"

| | |
|---|---|
| వానకరాంలు | 57-00 59-00 |
| బంగారు తీగెలు | 78-00 80-00 |
| గొట్టెబియ్యం | 45-00 49-00 |
| 24 నెంబర్లు | 63-00 65-00 |
| ఎస్.కె.కె. బియ్యం | 62-00 68-00 |
| కొత్తసాంబర్లు | 62-00 72-00 |
| పాతసాంబర్లు | 78-00 92-00 |
| కుసుమ బియ్యం | 56-00 57-50 |
| పచ్చజొన్నలు | 86-00 88-00 |
| చట్టి జొన్నలు | 86-00 88-50 |
| తెల్లజొన్నలు | 42-00 46-50 |
| పసుపు | 125-00 180-00 |
| కందులు పెద్దవి | 42-00 44-00 |
| కందులు చిన్నవి | 37-00 40-00 |
| మినుములు | 67-00 72-00 |
| పెసలు | 42-00 48-50 |
| పెసలు | 47-00 50-00 |
| ఉలవలు | 26-50 29-00 |
| బెల్లం | 34-00 40-00 |
| మిరపకాయలు | 110-00 200-00 |
| చింతపండు | 65-00 100-00 |
| పుల్లిగడ్డ | 7-00 10-00 |
| యెల్లిగడ్డ | 76-00 90-00 |
| తెల్లనువ్వులు | 114-00 184-00 |
| ఆముదాలు | 63-00 64-00 |
| ధనియాలు | 60-00 64-00 |
| కుసుమలు | 48-00 53-25 |
| ఇలాతిపల్కు పెద్దది | 103-00 105-00 |
| ఇలాతిపల్కు సం॥ 18 | 77-00 82-00 |
| బన్సి గోధుమలు | 57-00 64-00 |
| శర్బతి గోధుమలు | 65-00 69-00 |
| పత్తిగింజలు | 84 00 87-50 |
| కందిపప్పు పెద్దది | 59-00 61-00 |
| కందిపప్పు చిన్నది. | 50-00 52-00 |
| పెసరపప్పు | 50-00 54-00 |
| మినపపప్పు | 92-00 94-00 |
| పెసరపప్పు | 68-00 70-00 |
| పల్కుమానె 10 కిలో | 18-86 18-82 |
| కల్నిపిండి | 22-50 22-75 |
| అనుములు | 37-00 48-00 |

## వెండి బంగారు ధరలు

సముద్రాల రామచంద్రయ్య
ఫోన్ నెం 4890

హైదరాబాదు, ఏప్రిల్ 16

| | |
|---|---|
| బంగారం 10 గ్రాం | 123-25 |
| ఆర్నోక్ చిప్ ,, | 123-25 |
| నవరసు | 98-00 |
| వెండి (1 కిలోగ్రాం) | 223-00 |
| వెండి చిల్లెర | 2-28 |


తప్పక దర్శించండి

గొప్ప వేలం అమ్మకం

మూసా బిల్డింగ్, జబిర్‌రోడ్, హైదరాబాద్‌నందు

22-4-1962 ఆదివారం ఉ॥ 10-30 కు

హైదరాబాద్ ప్రముఖ నవాబులు, సేకరించిన విలువైన వస్తువులు.

హ్యూరిమోనీ, పూర్వపు చైనా, ఫ్రెంచి మరియు ఇన్‌టంబల్ వాసెస్, కంచు, పాలరాయి విగ్రహములు. ఇంగ్లీష్ క్రాకరీ, కట్లరీ, గ్లాస్ వేర్, ఇ. పి. వేర్, ఫ్రెంచి మరియు ఓస్లర్స్ చాండిలరీలు, క్యాస్కెట్లు, తివాచీలు, డ్యూరీలు, విద్యుత్ పంకాలు, ఫ్రిజిడైర్, మేలైన రకముల అనేక అలంకరణ వస్తువులు.

ఏప్రిల్ 20, 21 శుక్ర, శనివారములు ఉ॥ 9-00 నుండి రాత్రి 9-00 గం. వరకు తనిఖీ.

జె. మూసా అండ్ సన్స్

ప్రఖ్యాత ప్రభుత్వ అండ్ పబ్లిక్ ఆక్షనీర్స్
బ్రాంచి: మూసా బిల్డింగ్, జబిర్‌రోడ్. ఫోన్: 4849



చింతలూ చీకాకులతో
జీర్ణశక్తి
దెబ్బతింటుంది

మన దేహంలో. ఉదరకోశంనుంచి మెదడుకుపోయే నరాలు కొన్ని ఉంటాయి. చింతలతో, ఉద్రేకంతో బుర్ర వేడెక్కినప్పుడల్లా ఈ నరాలు. జీర్ణకోశం పనిచేయకుండా బిగబట్టి, రక్తనాళాలలో ఎడ్రినాలిన్‌వంటి రసాయనిక ద్రవ్యాలను గుమ్మరిస్తాయి. ఎప్పుడూ పనిచేస్తూవుండే వాళ్లకి ఇది తీవ్రతరించినా. కాయకష్టం తక్కువైనవారికి మాత్రం ఇందువల్ల జీర్ణశక్తి ధ్వంసం అవుతుంది. వ్యాపారస్థులలో మాటికి అరవైమంది అజీర్తితో బాధపడడానికి ఇదే కారణం. ఏమైనా తినగానే నొప్పి వస్తుంది.

హ్యూలెట్స్ మిక్స్‌చర్ తీసుకుంటే నొప్పి వెంటనే తగ్గుతుంది. బాగా నిద్రపడుతుంది. ఉదరకోశం లోపలివైపున ఇది కవచంలా కమ్ముకుంటుంది. కడుపులో మంట కలిగించే రసాయనిక ద్రవ్యాలు తీవ్రతను అణచివేస్తుంది. ఆహారం చక్కగా తరిగి అరిగిపోవడానికి తోడ్పడుతుంది. 80 సంవత్సరాలుగా వైద్యులు దీనిని సిఫార్సు చేస్తున్నారు. పిల్లలు అతి రుచికరమైన హ్యూలెట్స్ మిక్స్‌చర్ దివ్యంగా పనిచేస్తుంది.
అతిశయ విరేచనానికు వల్లమాలిన కలిగిన హ్యూలెట్స్ మిక్స్‌చర్ వాడండి.

"హ్యూలెట్స్ మిక్స్‌చర్

పుచ్చుకోవడం మొదలుపెట్టినప్పటినుంచీ నేను శీఘ్రంగా కోలుకోవడం చేయగలుగుతున్నాను."



ఏ. జె. హ్యూలెట్ & సన్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్
జి/ఏ. పైయిపు నాయక్ ఏరియా, కుర్లా .3

## హైదరాబాద్-ఎ

బుధవారం ఏప్రిల్ 18

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాత్, 6-35 భక్తి రంజని: శ్రీరామాయణ చూర్ణిక, శ్రీ రఘువీర గద్యం, 6-55 కార్యక్రమ వివరణ, 7-00 తె-వా. 7-15 సంగీత శిక్షణ, (విజయవాడ నుండి కిలే), 7-30 టి. ఎస్. చంద్రశేఖరన్: వేణువు, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 హిందూస్థానీ సంగీత శిక్షణ: రాగభైరవి, 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం, 1-00 మహిళాసమాజం మిరిన్ ఫర్హాద్ నాటిక (2-వ భాగము) రచన: నిహాల్, భాస్కరరావు, మాటామంతీ, నాకువచ్చిన ఊరుగాయ, మంగళం, 1-30 ఎస్. ఎస్. రతన్ జంకర్: ఖయాల్, 1-50 తె-వా, 2-00 హైదరాబాద్ బి వలె, 2-10 ఉ-వా, 2-20 హైద్రాబాద్ బి వలె, 2-30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు. 6-15 ఉర్దూలో కరంబ కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 అదాన్ ప్రదాన్ కన్నడ సాహిత్యకే ప్రసంగ్: యుధిష్ఠిర్ కా రాజసూయయాగ్ పంచకృత భారత్ నే ఉదాహరణాత్మక ప్రసంగం (హిందీ) టి. ఎస్ కులకర్ణి 7-30 శ్రోతలు కోరిన పాటలు, 8-00 డబ్బు! డబ్బు! డబ్బు! నాటిక: రచన: కె. ఆంజనేయులు. 8-30 గేయమాలిక, 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 ఢిల్లీ నుండి కిలే, 9-50 సుగమ్ సంగీత్, 10-00 అఖిల భారత రూపక కార్యక్రమము, అభ్యుదయ రథం, (విజయవాడ నుండి కిలే), 10 30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

## హైదరాబాద్-బి

60 12 మీ (4990 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె, 6-45 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

8-00 హైదరాబాద్ ఎ వలె, 8-45 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కి లో సై)

మ॥ 12-30 హైదరాబాద్ ఎ వలె, 2-00 టి. ఎస్. చంద్రశేఖరన్: వేణువు, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 హైదరాబాద్ ఎ వలె, 9-15 సంగీత రూపకం నుండి పాటలు శతపత్ర మందిరి, 9-30 హైదరాబాద్ ఎ వలె, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

## విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, 6-35 భక్తి 6.55 ప్రసారవిశేషాలు, 7-00 తె-వా, 7-15 సంగీత శిక్షణ. 7-30 హైదరాబాద్ వలె. 8-00 ఆం-వా. 8-15 హిం-వా, 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం, నూతన పరిశ్రమ-స్థల నిర్ణయం ప్రసంగము రంగస్థల పాత్రి విజ్ఞాన విశాసాలు, 1-00 మహిళా సమాజము, 1-30 మణిమాల ఇతర ప్రాంత సంగీతము (మహారాష్ట్ర)), 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు. 6-15 గ్రామస్థుల కార్యక్రమము కొడవలి మొలనుంచి ఎల్లోరా గేయము అధిక వరి ఉత్పత్తి - ఆధునిక యంత్ర సహాయం ఫిల్మ్ పాట మర్రిచెట్టు క్రింద: గ్రామపారిశుద్ధ్యం- ఆధునిక పద్ధతులు ప్రకటనలు, ధరలు, వాతావరణము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము ఫిల్మ్ సంగీతం విశేషాలేమిటో చేయంగల విన్న పాలు, 7-30 బొమ్మరిల్లు పాటలు రచన: పేడిద కామేశ్వరరావు సంగీతం: కంఠంపాటి అక్కాజీరావు, 7-45 లలిత సంగీతము: పి. వి. సుబ్బులక్ష్మి, 8.00 నాటిక, 8-40 ఆకాశవాణి వాద్యబృందం, 9-00 ఆం-వా, 9-15 లలిత సంగీతము: పి. వి సుబ్బులక్ష్మి. 9-30 ఢిల్లీ నుండి కిలే. 9-45 ఎస్. కృష్ణస్వామి: గోటు వాద్యం. 10-00 అఖిల భారత రూపక కార్యక్రమము అభ్యుదయ రథం (తెలుగు) ఆంగ్ల మాతృక: వి. బాలసుందరం, 10-30 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.



(పైచిత్రం) పైనోలి నూనెగనుల సమీపాన కొత్తగా నిర్మించబడిన రైల్వే స్టేషన్‌లో స్పెషల్ నూనె రైలుకు ప్రారంభోత్సవం చేస్తున్న కేంద్రమంత్రి శ్రీ కె. డి. మాలవీయ (దిగువచిత్రం) పైనోలి స్టేషన్ నుండి బయలు దేరుతున్న టాంక్ వాగన్లతో కూడిన పెట్రోలియం స్పెషల్ రైలు.

## పెరుగుతున్న పన్నుల భారం

రాష్ట్ర జాతీయ చేనేత కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రకటన

ఏలూరు, ఏప్రిల్ 16

రకరకాలుగా విధింపబడుచున్న పన్నుల భారాన్ని సామాన్య ప్రజానీకం భరించలేకపోతున్నదని ఆంధ్ర రాష్ట్ర జాతీయ చేనేత కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ జి. కోటయ్య యీ విధముగా ప్రకటించుచున్నారు.

"ఏప్రిల్ వెల దగ్గరకొస్తున్నదంటే ఆంధ్ర ప్రజానీకం హైదరాబాదులో వున్న శాసనసభా భవనం వైదృష్టి పెట్టి ఏ ఏ రకం కొత్త పన్నులు మన నెత్తిన పడతాయా అని ఆదుర్దాతో చూస్తుంటారు.

మూడవ ప్రణాళికా కాలంలో కొత్త పన్నులద్వారా 45 కోట్ల రూపాయలు సంపాదించవలసి వుంటుందని ఆర్థిక మంత్రి చెప్పినారు. ప్రణాళికా కాలంలో ఒక సంవత్సరం గడచిపోయింది. ఇంకా 4 సంవత్సరాలు మిగిలి వున్నాయి. మిగిలిన నాలుగు సంవత్సరాలలో సంవత్సరం 1 కి 11 కోట్ల రూపాయలు చొప్పున ప్రజల వద్దనుండి పన్నులు రాబట్టాలి

అనుదినం పెరిగిపోతూవున్న ఆహార పదార్థాల ధరలు ఒకవైపు, భరించలేని దారిద్ర్యం ఒకవైపు, ఎదుగు బొదుగు లేని సంపాదనతో జీవితావసరాల ఎన్నింటినో చంపుకొని యిప్పటికే మోయలేని పన్నుల భారంతో సామాన్య ప్రజానీకం జీవయాత్రలు సాగిస్తుంటే "మూలిగే నక్కమీద తాటికాయపడ్డ"దన్నట్లు కొత్త పన్నులువచ్చి నెత్తిమీద పడుతూనే వున్నవి.

దేశం స్వాతంత్ర్యం పొందినదని ఒక తృప్తి తప్పితే, సామాన్య ప్రజల జీవితాలలో ఏమీ ఆనందం కనుపించుటలేదు. స్వాతంత్ర్యం పొందినప్పటి నుండి ఆటు కేంద్ర ప్రభుత్వం, యిటు రాష్ట్ర ప్రభుత్వం యిష్టంవచ్చినట్లుగా పన్నులు వేస్తున్నారు. పన్నులు వేయరాదని కాదు, వేయవచ్చు, ప్రతిదానికీ ఒక హద్దువు ఉండాలి.

స్వాతంత్ర్యంవచ్చినతర్వాత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏరీతిగా పన్నులను పెంచుతూ వచ్చినవో చూడండి.

1948 49 వ సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం 13 వస్తువులమీద మూతమే సెంట్రల్ ఎక్సైజు పన్ను విధిస్తూ వుండేది. ఆ 13 వస్తువులమీద సాలుకు 51 కోట్ల 66 లక్షల రూపాయలు రాబడి వుండేది. క్రమ క్రమంగా 1960-61 నాటికి పన్ను విధించే వస్తువుల సంఖ్య 39 కి పెరిగినారు. ఈనాడు యీ 39 వస్తువులమీద 394 కోట్ల 98 లక్షల రూపాయలు రాబడి వస్తుంది. ఇదిగాక స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత భారత ప్రభుత్వం పోస్టులు చార్జీలు పెంచింది. రైల్వే చార్జీలు పెంచింది, స్టాంపు డ్యూటీ పెంచింది.

ఇదే స్థాయిలో మన రాష్ట్ర ప్రభుత్వంకూడా అనేక విధాలుగా పన్నులు విధిస్తూ వచ్చింది. వాటిలో ముఖ్యమయినవి (1) అమ్మకాల పన్ను రేట్లు హెచ్చింపు చేసింది, (2) ఆహార ధాన్యాలపై కొనుగోలు పన్ను వేసింది. (3) ఈనాం భూములమీద పూర్తి పన్ను విధించింది. (4) నీటితీరువ రేట్లు హెచ్చింపు చేసింది (5) భూమి శిస్తు సమూల స్థాయీకరణ పేరుతో కొంత పన్ను హెచ్చింది. (6) భూమి శిస్తుమీద క్రమానుగతమైన సర్ చార్జీ విధించింది.

ఈ విధంగా మన రాష్ట్ర ప్రభుత్వం పన్నులు విధించింది. అటు కేంద్ర ప్రభుత్వం, యిటు రాష్ట్ర ప్రభుత్వం యీ రీతిగా సామాన్య పౌరునిపై పన్నుల భారం పెంచుతూ వుంటే ఎంతకాలం మనం యీ బరువు మోయ్యాలి? ఏదో సోషలిస్టు సమాజ వ్యవస్థ ఎప్పుడో వస్తుందని యిప్పటి నుండి యీ పన్నుల గుదిబండలు మోసుకుంటూ ఎంతకాలం జీవితాలు వెళ్ళబుచ్చగలం? బుద్ధిమంతులైనవారు దీనికి తరణోపాయం ఆలోచించకపోతే సామాన్య పౌరుని జీవితం దుర్భరమైపోతుంది.

## ఆంగ్లబాషా బోధన

వ్యాకరణ ప్రాధాన్యంవల్ల ఏర్పడుతున్న ఇబ్బంది

లూసియానా, ఏప్రిల్ 16

"ఇంగ్లీష్ భాష నేర్చే సందర్భంలో వ్యాకరణానికి మేము అధిక ప్రాముఖ్యం ఇవ్వడం జరుగుతోందనుకుంటాను. దీని ఫలితంగా సిద్ధాంతాలు పిల్లలకు కంఠోపాఠంగా వస్తయ్ కానీ బాగ్యాలలో ఉపయోగించ లేకపోతున్నాయ్" అని శ్రీమతి జి. ఎక్బల్ సింగ్-అన్నారు ఈమె లూసియానాలోని ఉపాధ్యాయ శిక్షణ కళాశాలలో అధ్యాపకురాలు. బ్రిటిష్ కౌన్సిల్ విద్యాసేవ సౌకర్యంతో (బ్రిటన్‌కువెళ్ళి) లండన్ విశ్వవిద్యాలయం కాలూకు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్‌లో ఇంగ్లీషు భాషా బోధన పద్ధతులలో శిక్షణ పొందుతున్నారు.

## బ్రిటన్‌కు 18,23,700 మంది పర్యటకులు

లండన్, ఏప్రిల్ 16

క్రిందటి సంవత్సరం బ్రిటన్ చూడడానికి 18,23,700ల మంది విదేశీయులు వెళ్ళారు. వారివల్ల పౌ 29,80,00,000ల ఆదాయం వచ్చినదని బ్రిటిష్ ప్రయాణ సౌకర్యాల సంఘం ప్రకటించినది. ఇంతమంది వెళ్ళిన కారణంగా బ్రిటన్ విదేశీ ద్రవ్యసము పార్జన పౌ 2,50,00,000 లు పెరిగినది. కామన్వెల్తు దేశాలనుంచి 4,43,000ల మంది వెళ్ళారు.

## కేరళ ఎరువుల కర్మాగారం

బ్రిటన్‌నుండి యంత్రాల సప్లయి

త్రివేంద్రం, ఏప్రిల్ 16

కేరళలోని ఆల్యే-ఫర్టిలైజర్స్-కెమికల్స్ ట్రావాన్కూర్ లిమిటెడ్ కర్మాగారంలో రసాయనిక ఎరువులను తయారుచేసే అదనపు యంత్రాలను వర్-గాన్ కార్పొరేషన్ అనే బ్రిటిష్ సంస్థ నిర్మించనున్నది. కర్మాగారం విస్తరణ పనులను పౌ 10,00,000 లూ, పౌ 15 00,000 లకు కంట్రాక్టుకు ఇచ్చారు. ఈ కొత్త యంత్రాల నిర్మాణం ఫలితంగా ఆల్యే కర్మాగారంలో ఇప్పటికంటే చాలా ఎక్కువ రసాయనిక ఎరువులు తయారవుతవి.

.....

## హైదరాబాద్ జిల్లాపరిషత్తు

అధ్యక్షతకు కాంగ్రెస్ అభ్యర్థిగా శ్రీ భోజరెడ్డి

హైదరాబాద్, ఏప్రిల్ 16

హైదరాబాద్ జిల్లాపరిషత్తు అధ్యక్షుపదవికి డా॥ ఎం. ఎస్. లక్ష్మీ నర్సయ్య స్థానే శ్రీ మామిడి భోజరెడ్డి (ఎం. ఎల్. సి.) కాంగ్రెసు అభ్యర్థిగా ఏకగ్రీవంగా ఎంపిక అయ్యారు. జిల్లా ఎం. ఎల్. ఏలు, ఎం. పిలు, పంచాయతి సమితుల అధ్యక్షులు ఏప్రిల్ 11న సమావేశమై శ్రీ భోజరెడ్డి అభ్యర్థిత్వాన్ని నిర్ణయించారు. మంత్రులు డా॥ చెన్నారెడ్డి, డా॥ లక్ష్మీనర్సయ్య ప్రసంగించారు. ఉపాధ్యక్షుపదవి ఒక సమితి అధ్యక్షునికివ్వబడాలని సూచించింది.

.....

## పాకిస్థాన్ న్యాయశాఖా మంత్రి రాజీనామా

ఢాకా, ఏప్రిల్ 16

పాకిస్థాను న్యాయశాఖామంత్రి మహ్మద్ ఇబ్రాహీంను పదవినుండి వైదొలగాల్సిందిగా అధ్యక్షుడు అయూబ్ ఖాన్ సలహా ఇచ్చినందున ఆయన తన రాజీనామాను అందజేశాడు. అయితే అధ్యక్షునినుండి నేరుగా ఆయనకేమీ పత్రమూనము రాలేదట.

గత నవంబరులో ఇబ్రాహీం ఢాకాకు వచ్చాడు, అప్పటినుండి ఆయన రావల్పిండికి తిరిగి వెళ్ళలేదు. ఇబ్రాహీం అనారోగ్యంతో బాధపడుతున్నందున అధికార బాధ్యతల్ని నిర్వహించలేకపోతున్నాడనీ, బాగా పదినినుండి వైదొలగాల్సిందిగా సలహా ఇవ్వబడిందనీ రావల్పిండినుండి నిన్న ఒక అధికార ప్రకటన వెల్వడింది.

## రాజీకై వీలున్నంత మేరకు సర్దుబాట్లు

నదీజలాల వివాదంపై మంత్రి శ్రీ ఎ. సి. దృక్పథం

నెల్లూరు, ఏప్రిల్ 16

కృష్ణా- గోదావరీ నదీజలాల వంపిణీ వివాదంలో సరసమైన రాజీ కుదిరేందుకై వీలున్నంతవరకూ సర్దుబాట్లకు తాను సిద్ధమేనని రాష్ట్ర ఇరిగేషన్ మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి అక్కడ అన్నారు.

శ్రీ సుబ్బారెడ్డి నిన్న సాయంత్రం స్థానిక వి.ఆర్. కాలేజి గ్రౌండ్స్‌లో బహిరంగ సభలో ప్రసంగిస్తూ ఈ నదీజలాల వివాదం ఒక్క రాష్ట్రానికి చెందిన వివాదం కాదనీ, ఆ నేక రాష్ట్రాలు యీ వివాదంతో ముడిపడి ఉన్నాయనీ పేర్కొన్నారు. ప్రభుత్వ శ్రీ నెహ్రూ సహాయం లభిస్తున్నది కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డి ఇప్పుడు మన ముఖ్యమంత్రి కావడము వల్ల కొంత లాభపాటి స్థాయిలో మనం ఉన్నాం. ఈ సమస్య పై సంతోషకరమైన రాజీ కుదరగలదని ఆశిస్తున్నాను అని శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి అన్నారు.

.....

## టీచర్ల రిటైర్మెంటు వయఃపరిమితి పెంచుతూ నిర్ణయం

ఆర్థిక మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రకటన

ఏలూరు, ఏప్రిల్ 16

నిర్బంధ ప్రాథమిక విద్య అమలు జరుపుతున్నందున రాష్ట్రంలో టీచర్ల కొరతను ఎదుర్కొనేందుకు ప్రభుత్వము టీచర్ల రిటైర్మెంటు వయఃపరిమితిని 56 సంవత్సరాలనుండి ఒకటి, రెండేళ్ళు పెంచడానికి నిర్ణయించినట్లు ఆర్థిక మంత్రి శ్రీ కాను బ్రహ్మానందరెడ్డి ఇక్కడ తెలిపారు.

గత గురువారం నాడు శ్రీ బ్రహ్మానందరెడ్డి యిక్కడి సి. ఆర్. రెడ్డి కాలేజి హాస్టల్ ఉత్తర భాగ భవనానికి ప్రారంభోత్సవము జరిపారు.

యునిసెఫ్ సహాయంతో మద్రాసు రాష్ట్రంలో వలెనే ఆంధ్రప్రదేశ్‌లో కూడా పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజన సౌకర్యాలు కల్పించడానికి 10 లక్షలు కేటాయించబడినట్లుకూడా ఆర్థిక మంత్రి వెల్లడించారు. ఈ పథకంవల్ల రాయలసీమలోని 3 లక్షలమంది పిల్లలకు, తెలంగాణాలోని మరో 2 లక్షలమంది బాలురకు, కోస్తా ఆంధ్రప్రాంతములోని 5 బ్లాకులలోని పిల్లలకు లాభం కలుగగలదని ఆయన వివరించారు.

## న్యూయార్క్ వీధుల్లో జనంకన్న కార్లు హెచ్చు

అదొక ప్రపంచమేనని శివాజీ గణేశన్ అభిప్రాయం

న్యూయార్క్, ఏప్రిల్ 16

అమెరికన్ కార్మికులు పనిలో చూపే పట్టుదల, దేశంలో ఉన్నత జీవన స్థాయి- ఈ రెండు విషయాలు ప్రస్తుతం అమెరికాలో పర్యటిస్తున్న ప్రసిద్ధ తమిళ నటుడు శివాజీ గణేశన్‌కి బాగా నచ్చినవి. గత బుధవారం నాడు ఇక్కడ పత్రికలవారితో మాట్లాడుతూ ఆయన ఈ సంగతి వెల్లడించారు.

అమెరికన్ చలన చిత్ర ఎగుమతుల సంఘం కార్యాలయంవద్ద జరిపిన ఇంటర్వ్యూలో శ్రీ గణేశన్ ఇట్లా చెప్పారు:

"అమెరికాలో నేను వాషింగ్టన్ నగరం చూచినప్పుడు ఢిల్లీని చూచినట్లున్నదని శ్రీ శివాజీ గణేశన్ అన్నారు.

వాషింగ్టన్ నగరం ప్రశాంతమైనది. న్యూయార్కు నగరమంటే అదొక ప్రపంచమే. అక్కడి భవనాలు ఆకాశాన్ని అంటుతూండడమే కాక, వీధులలో జనంకంటే కార్లు హెచ్చుగా ఉన్నట్టు అనిపించింది అని ఆయన అన్నారు.

న్యూయార్కులో కొత్త భవనాలు నిర్మించబడడం చూస్తుంటే, ఇతర దేశాల కార్మికులు ఒకరోజులో చేసే పనిని అమెరికాలో కార్మికులు ఒక్క గంటలో చేయగలరని తాను భావిస్తున్నట్లు శ్రీ శివాజీ అన్నారు.

ఇండియన్ సినీ నటులలాగే మీ సినీ నటులుకూడా చేసేవారికి, కాస్త పడుతున్నవారికి చాలా సహాయపడుతుంటారు. అమెరికన్లు ఎంత భాగ్యవంతులైనా వారిలో ప్రజాహిత స్వభావం ఉన్నందుకు ఆనందపడుతున్నాను అని అతడన్నారు.

## యు. పి. గవర్నర్ ప్రమాణ స్వీకారం

లక్నో, ఏప్రిల్ 16

నేటికిదయం ఉత్తర ప్రదేశ్ గవర్నర్‌గా విశ్వనాథదాస్ ప్రమాణ స్వీకారం చేశారు.

అలహాబాద్ హైకోర్టుజడ్జి జస్టిస్ భార్గవ శ్రీవిశ్వనాథదాస్‌చే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ ప్రమాణ స్వీకారానికి యు. పి. ముఖ్యమంత్రి చంద్రభాన్‌గుప్త అతని మంత్రిమండలి సభ్యులు ఉన్నతాధికారులు హాజరయినారు.


ప్రకటన

నికింద్రాబాద్ నివాసి శ్రీలక్ష్మీచంద్ చల్లానిగారు శ్రీ యెనిలిన్ వారెన్ బౌల్టన్ పేర తమపేనిలో వుంచిన 500 వాటాలను తమపేర మార్పు చేయించుకో దలచియున్నారు. ట్రాన్స్‌ఫర్ దారుచే సంతకముచేసి యివ్వబడిన ట్రాన్స్‌ఫర్ దరఖాస్తు కనుపించకపోవుటవల్లను మరియు ట్రాన్స్‌ఫర్ దారుచే సంతకము చేయించి మరొక ఫారం పొందుటకు వీలులేనందువల్ల యీ ప్రకటన చేయనైనది.

పైన పేర్కొనబడిన వాటాల మార్పు విషయంలో ఎవరికయిన యెట్టి ఆక్షేపణలువుండే యెడల అట్టివాటిని 30-4-62 లోపు మాకు అందజేయవలెను. ఏ విధమైన ఆక్షేపణలు రానియెడల గడువు పూర్తయిన వెంటనే తగుచర్యలు తీసుకోబడును.

బయోకెమికల్ & సిండికేట్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ తరపున
(సం) పి. వీరేశ్వరరావు
డైరెక్టర్
మేనేజింగ్ ఏజంట్లు



2వ వారము

మంగళ, బుధ, గురువారంలు

సా॥ 2-30 గం.

ప్రత్యేక ఆటలు.

సతీ అనసూయ

కా: ఎన్. టి. రామారావు, అంజలి, జమున, రేలంగి.

కమల్ టాకీస్

చాదర్‌ఘాట్

ఫోన్ నెం: 5938.



4 వ సంయుక్త వారం

అమృత్‌కళా ప్రొడక్షన్స్

ఇద్దరు కొడుకులు

(తెలుగు)

కా: రామచంద్రన్, బి. సరోజాదేవి, కన్నాంబ.

సాగర్- హైదరాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30.

చిత్రా- నికింద్రాబాద్

ఆటలు: 6-00, 9-30.

రాజరాజేశ్వరి- వరంగల్

ఈస్టిండియా విడుదల.



4 వ సంయుక్త వారము

కా: జమున, రమణమూర్తి, యస్. వి. రంగారావు, కన్నాంబ, నాగయ్య, రమణారెడ్డి, రాజశ్రీ.

దీపక్ మహల్

హైదరాబాద్

రాజేశ్వర్

నికింద్రాబాద్

ఆటలు: 6-00 9-30.

శ్రీనివాస్- వరంగల్

—నవయుగ విడుదల.

## విమాన ప్రయాణీకులకు రేడియో సౌకర్యం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18

దూరప్రాచ్యంలో తిరిగే 707 బోయింగ్ విమానంలో ప్రయాణీకులలో ఇకరులకి ఇబ్బంది జరుగకుండా కాలాని కోరేవారు మాత్రమే వినగలిగే రేడియో ప్రసార సౌకర్యమును బ్రిటిష్ ఓవర్‌సీస్ ఎయిర్వేస్ కార్పొరేషన్ ఈ నెలలో ప్రవేశపెడుతున్నట్లు తెలుస్తున్నది. రెండు జేబు రికార్డు కార్యక్రమాలను ప్రయాణీకులు వినగలుగుతారు. "బిబి బిసి" విమానం కోసం ప్రత్యేకంగా తయారుచేసిన పద్ధతి ఇది. రిసీవింగ్ సెట్లు ప్రయాణీకుల మెడలో ఉండే పట్టాకు తగిలించి ఉంటవి. ప్రయాణీకులు కాలిస్‌లో హాయిగా తిరుగాడవచ్చు. ఒకసారి ప్రసారమైన కార్యక్రమం మళ్ళీ ఇంకోసారి కాకుండా 40 గంటలసేపు వినవచ్చు ప్రసారాలను. "హై ఫ్లై" అని ఈ వినోద కార్యక్రమం పేరు.

## విమానాల భద్రతకు కొత్త పరికరము

విమానం ఒకచోటునుంచి బయలు దేరవచ్చా? ప్రమాదం జరిగే సూచనలున్నవా? మరొకచోట దిగవచ్చా? ప్రమాదం జరిగే అవకాశం ఉన్నదా అనే నిర్ణయాలకు ఉపయోగపడే భోగట్టాను త్వరగా చూడకునికి తెలియజేసే కొత్త పరికరమును కూడా లండన్ చేరువలోని ఎంజల్స్ ఒరీలో బ్రిటిష్ ఇంజనీరింగ్ సంస్థ ఒకటి తయారు చేసినది. ప్రపంచంలో ఏ విమానాశ్రయంలోనైనా సరే ఒక విమానం ఏ విధంగా పనిచేసేననీ యీ పరికరం నమోదు చేస్తుంది. మోటారు కార్లు, లారీలు, రోడ్డు రవాణా జాహనాలు పనిచేసే స్థితిని నమోదు చేయడానికి ఉపయోగపడుతుంది. విమానాలలో చూడకుని స్థానం దగ్గర అమర్చుతారు. బయలుదేరేప్పుడు వివిధ యంత్రాలూ ఏ విధంగా పని చేస్తున్నదీ చూడకునికి తెలియజేయడం ఈ పరికరంవల్ల జరిగే ముఖ్యమైన ప్రయోజనము.

## అనాథ పేద బాలబాలికల వివాహాలు

హైదరాబాద్, ఏప్రిల్ 16

ఒక అనాథ ముస్లిం బాలికకు ఒక ముస్లింవరునితో మొన్నమలక్ పేటలో వివాహము జరుపబడింది. ఈవివాహం కేవలము ప్రజల విరాళాలతో జరిగింది. అబ్దుల్ జబ్బార్ ఖాన్ ఇలా అనాథ బాలబాలికల వివాహాలు జరిపిస్తున్నారు, ఇది 14వ వివాహము. ఈ వివాహ సందర్భముగా జబ్బార్ ఖాన్ కానించిన విజ్ఞప్తి ఫలితముగా అప్పటికప్పుడు రు. 100 విలువగల వస్త్రాలు రు. 107నగదు వసూలైంది. ఇవిమరో వివాహానికై వినియోగింపబడుతాయి.

## రాష్ట్రీ ఆయుర్వేద మహామండలి

విజయవాడ, ఏప్రిల్ 17

ఆయుర్వేద మహామండలి ఆర్థిక సర కార్య నిర్వాహకవర్గ, సర్వసభ్య సమావేశము మహామండలి కార్యాలయమున జరుపబడింది. ఉపాధ్యక్షులు శ్రీ మల్లెల శోభనాచల చక్రవర్తి అధ్యక్షత వహించారు. ప్రదాన కార్యదర్శి శ్రీ కవిరాజ మోహన్ ఆర్థిక సర సమావేశము ఆవశ్యకతను వివరించుచు ఆర్థిక నీర్పు ననుసరించి మార్చి 31 వ తేదీని జరిపిన సమావేశపు వివరములు స్పష్టంచేసి, సామరస్య పాధనకై ఏర్పరచిన ఉపసంఘ నివేదిక, ఆర్థికసర సమావేశమునకు వచ్చిన ప్రత్యేక జాబులు చదివి వినిపించారు. 15 వ తేదీని జరుపవలసిన సర్వసభ్య సమావేశము కు ముందుగా పరిశీలించవలసిన పై విషయములు సమావేశము ముందు పెట్టారు.

సమావేశమునకు శ్రీయుతులు శిష్టా సుబ్రహ్మణ్య శాస్త్రి, పిరిపురపు సేతు మాధవరావు, గోగినేని వెంకట సుబ్బయ్య, కొండవలేని దలమయ్య చందు సుబ్బారావు, బాయన అప్పల నరసింహం పిళ్ళా అప్పలనర్సయ్య దాస్యం వెంకట రామానుజమూర్తి, అప నిగడ్డ నాగభూషణం, నాగాభట్ల సుబ్రహ్మణ్యశర్మ, స్వామి ప్రజ్ఞానానందజీ, హాజరైనారు. సభ్యులు శ్రీ పొన్నాడ వెంకటాద్రి ప్రతినిధిగా శ్రీ యేడిద బంగారయ్య, శ్రీ పస్తాదు వెంకటస్వామి ప్రతినిధిగా పాలపర్తి మోజేస్ గార్లును హాజరైనారు. పండితి గయా ప్రసాదశాస్త్రి బి. లక్ష్మణాచార్యులు, మోడి సుబ్బరామయ్య టి. కృష్ణా మోహన్‌దాస్ మెజారిటీ అభిప్రాయముతో పనిచేయగలమని జాబులు వ్రాశారు.

ప్రధాన కార్యదర్శి ప్రవేశపెట్టిన విషయములన్నియు సమావేశములో చర్చించి, సామరస్య పాధనకు ఉపకరించని ఉపసంఘమును రద్దుచేసి, సభ్యుల రిజిష్టరు ఉత్తరములను నిరుపయోగమైనవని త్రోసివేసి, మే నెల 10 వ తేదీని తాత్కాలిక సంఘ సర్వసభ్య సమావేశము విజయవాడలో జరుపుటకు, ఆ సమావేశములో మహాసభ జరుపుటకు సమస్త నిర్ణయములు చేయవలెనని తీర్మానించారు.

.....

## రెడ్డిగుంట ఎస్టేట్

హైదరాబాద్, ఏప్రిల్ 16

చిత్తూరుజిల్లా కళహస్తిలోని రెడ్డిగుంట యు. టి. ఎస్టేటుకు చెందిన ప్రాథమిక వార్షికమొత్తం, హెచ్-టి-సి-లకు ఏమాత్రం ధనం రాదని 1949వ సంవత్సరం ఎస్టేట్ ఎక్విజిషన్ చట్టం 54-ఎ విభాగంప్రకారం తాము నిర్ణయించినట్టు సర్వే. భూమి రిజార్డులు, సెటిల్మెంటు డైరెక్టరు పత్రికటిస్తున్నారు.

## కర్నూలు జిల్లా గ్రామీణ నీటివసతులకు 16 లక్షలు

### రాష్ట్రప్రభుత్వం మంజూరు చేసినట్లు వెల్లడి

(మా విలేఖరి)

కర్నూలు, ఏప్రిల్ 15

"ప్రజలు; ప్రభుత్వము సరస్పర సహకారాలతో పనిచేస్తే ప్రణాళికలు దిగ్విజయమవుతాయని" ఆంధ్ర శాసన సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి ఆళ్లగడ్డ తాలూకాలోని రుద్రవరం గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణ శంకుస్థాపన సందర్భములో అన్నారు.

శ్రీ బి. వి. సుబ్బారెడ్డి కోయిలకుంట్ల నుండి రుద్రవరం రాగానే దాదాపు 100 కాదెద్దులతో పూరేగింపు చేశారు.

తర్వాత దాదాపు పదివేలమంది పోజరైన బహిరంగసభలో శ్రీసుబ్బారెడ్డి తాను గత 80 సంవత్సరాలనుండి కాంగ్రెసు పార్టీలో పుండినానని శాసనసభాపతిగా ఎన్నికైనప్పటినుండి ఏ రాజకీయ పార్టీకి సంబంధించిన వాడికానని బాగా స్వాగతపత్రానికి కూడా తానెలాంటి సహాయము చేయజాలనని కాని ప్రజల కోర్కెలను మంత్రులకు తెల్పగలనని అన్నారు. దేశంలో ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే ప్రతిపౌరుడు తమ విద్యుక్తధర్మాన్ని న్యాయంగా నిర్వహించాలని దేశభక్తితో మెలగాలనీ శ్రీ సుబ్బారెడ్డి పేర్కొన్నారు.

పున శాసనసభను భారతదేశంలో ఆదర్శ శాసనసభగాచేసి ఆంధ్రప్రదేశ్ పేరు ప్రతిష్ఠలను నిలబెట్టగలనని శ్రీ సుబ్బారెడ్డి తెలిపారు.

అంతకుపూర్వం రుద్రవరం పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ జి తిమ్మారెడ్డి స్వాగత పత్రం సమర్పించారు. శ్రీ పుల్లయ్యకూడా వినతి పత్రాన్ని సమర్పించారు. ప్రారంభములో జిల్లా పరిషత్తు ఉపాధ్యక్షుడు శ్రీ యం. సుబ్బారెడ్డి, శ్రీ పి. పి తిమ్మారెడ్డి, శ్రీ యస్. జయరాజు (ఎం. ఎల్. ఎ), శ్రీ పి. పుల్లారెడ్డి మాట్లాడినారు.

తర్వాత చిన్న కంబాలూరు గ్రామములో శాసన సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి ప్రాథమిక పాఠశాల భవన శంకుస్థాపన చేశారు. అటు పిమ్మట శిరువెళ్ళ వెళ్ళారు.

కర్నూలులో జరిగిన శ్రీ సుబ్బారెడ్డి సన్మానసభలో జిల్లా పరిషత్తు ఉపాధ్యక్షుడు శ్రీ యం. సుబ్బారెడ్డి మాట్లాడుతూ కర్నూలు జిల్లాకు గ్రామీణ నీటివసతులకు రు.16లక్షలు ఆంధ్ర ప్రభుత్వము మంజూరుచేసినట్లు ప్రకటించారు.

ప్రారంభంలో శ్రీ యస్. వి. సుబ్బారెడ్డి, శ్రీ పి. పుల్లారెడ్డి స్వాగతం తెల్పారు. అంతకుపూర్వం శ్రీ బి. వి. సుబ్బారెడ్డి మల్లారెడ్డి వేదనగర్ పంచాయతీసమితి కార్యాలయ భవన నిర్మాణ శంకుస్థాపన చేశారు. శ్రీ పి. పి తిమ్మారెడ్డి, శ్రీ యస్. జయరాజు మాట్లాడినారు.

శాసన సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి 6వ తేదీన శిరువెళ్ళ గ్రామంలో విద్యుచ్ఛక్తికి ప్రారంభోత్సవంచేశారు. ఈ సందర్భంలో ఏర్పాటుచేసిన బహిరంగసభకు శ్రీ మద్దూరు సుబ్బారెడ్డి అధ్యక్షతవహించారు. శ్రీ కె. వీరన్న స్వాగతం తెల్పారు. శ్రీ బి. వి. సుబ్బారెడ్డి గౌరవార్థం గొప్పవిందు జరిగింది. శ్రీ బి. వి. సుబ్బారెడ్డి జిల్లా పరిషత్తు హైస్కూలు భవన నిర్మాణ శంకుస్థాపన ఆలమూరు గ్రామంలో జరిపారు. పంచాయతీ బోర్డు అధ్యక్షులు శ్రీ పి. వెంకట్రామయ్య స్వాగతము తెల్పారు. శ్రీ మద్దూరు సుబ్బారెడ్డి అధ్యక్షతన సభనాంచారు. శ్రీ పి. పి. తిమ్మారెడ్డి, శ్రీ జయరాజు (ఎం. ఎల్. ఎ) మాట్లాడివారు.

.....

## ఋషికేశ్‌లో యోగ పరిశోధన సంస్థ స్థాపన

హరిద్వార్, ఏప్రిల్ 16

భారత సేవక్ సమాజ్ యిక్కడకు 18 మైళ్ళ దూరంలో ఋషికేశ్ వద్ద సాధువులకు ఒక యోగ పరిశోధనా శిక్షణ సంస్థ నొకదానిని నెలకొల్పనున్నది.

ఇన్న యిక్కడ జరిగిన సాధారణ సమితి సలహా సంఘాల సభ్యులు జరిపిన చర్చల ఫలితంగా యీ నిర్ణయం జరిగింది. ప్రణాళికా సమితి ఉపాధ్యక్షులూ, కార్మిక, ప్రణాళికా శాఖ మంత్రి అయిన శ్రీ గుల్జారీలాల్ నందా, బీహారు రాష్ట్ర గవర్నరుగా నియుక్తులైన శ్రీ అనంత శయనం అయ్యంగార్ యీ చర్చలలో పాల్గొన్నారు.

ప్రజల నైతిక ప్రమాణాల పెంపుదలకు తగు వాతావరణం కల్పించేందుకు ప్రతి జిల్లాలోనూ ధార్మిక పర్యాసాలిప్పించే నిమిత్తం ఒక సదాచార కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కూడా భారత సేవక్ సమాజ్ తలపెట్టింది.

## 'ఢిల్లీ చర్చలవల్ల దురభిప్రాయాలు సమసిపోగలవు'

### ఇండియాకు బయలుదేరుతూ మహేంద్రరాజు ఆశాభావ ప్రకటన

ఖాట్మండు, ఏప్రిల్ 16

నేపాల్ భారతదేశాలమధ్య ఆనాదిగా వస్తున్న స్నేహసంబంధాల్ని గురించి యిటీవలగా ఏర్పడిన సందేహాలు దురభిప్రాయాలన్నీ ఢిల్లీకి తన ప్రయాణం - అక్కడి చర్చలద్వారా తొలగిపోగలదనీ నేపాల్ రాజు మహేంద్ర నేడన్నాడు.

పంచశీలపట్ల శాంతియుత సహజీవనం పట్ల ఉభయదేశాలకూ గట్టివిశ్వాసం ఉన్నకారణంగా తానీ విశ్వాసము ఆశాభావము కలిగి ఉన్నట్లాయన పేర్కొన్నాడు.

మహేంద్రరాజు నేటిసాయంత్రము బయలుదేరి పోఖారా వెళ్ళారు. అక్కడినుండి ఆయన ఢిల్లీకి వెళ్తారు.

ఈ సందర్భంగా మహేంద్రరాజు ఒక సందేశ ప్రసంగంలోనిస్తూ విదేశ భూభాగంనుండి విప్లవాన్ని నడిపిస్తున్న కొందరు దేశద్రోహులవల్ల నేపాల్ భారతదేశాలమధ్య భేదాలు పొడసూపాయన్నారు శాంతియుత వర్ధతులద్వారా దురభిప్రాయాలు తొలగించుకోవాలన్న నేపాల్ విధానాన్ని అనుసరించి యీ పరిస్థితులవల్లనే తానిప్పుడు భారత ప్రభుత్వ ఆహ్వానాన్ని పురస్కరించుకొని చర్చలకు ఢిల్లీ వెళుతున్నాననీ పరస్పరనిందారోపణలకన్న చర్చలు ఎక్కువ ప్రయోజనకరమని మహేంద్ర రాజు అన్నారు.

తాను విదేశానికి వెళుతున్నందున తన స్థానే తనతమ్ముడు ప్రిన్స్ హిమాలయా వ్యవహరించగలరని మహేంద్ర రాజు నేడు తనప్రతినిధిని నియమిస్తూ ప్రకటన చేశారు. మహేంద్ర రాజు బుధవారంనాడు పొఖారానుండి విమానంలో ఢిల్లీచేరి అక్కడ ఐదుదినాలుంటారు. ఆయన వెంట రాజి రత్న, కుమారై కారద, విదేశాంగ మంత్రి డా॥ తులసీగిరికూడా బయలుదేరారు.

## భారతదేశంలో స్పెయిన్ రాయబారి

### సినార్ డాన్ పిలేయా గారియా ఒలే నియామకం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16

భారతదేశములో స్పెయిన్ రాయబారి సీనర్ డాన్ పిలేయా గారియా ఒలే నియమితులయినారని కేంద్ర విదేశాంగ వ్యవహారాల మంత్రిత్వ శాఖ నేడొక పత్రికా ప్రకటనలో తెలియజేసింది. ఆయన 1954 నుంచి 1957 వరకు జపాన్‌లో స్పెయిన్ రాయబారిగా వున్నారు.

.....

## ఆకాశవాణి సాహిత్య సమారోహ్

### హైదరాబాదు, విజయవాడ కేంద్రాలనుంచి ప్రసంగం

హైదరాబాద్, ఏప్రిల్ 16

7వ ఆకాశవాణి సాహిత్య సమారోహ్ సందర్భంగా ఆకాశవాణి హైదరాబాద్ విజయవాడ కేంద్రాల నుంచి 1962 ఏప్రిల్ 17వతేదీ రాత్రి 8 గంటల 45 నిమిషములకు తెలుగులో ఎస్. ఎమ్. వై. శాస్త్రి గారి సమీక్షా ప్రసంగం ప్రసారంకావుతుంది. శ్రీ ఎస్. ఎమ్ వై. శాస్త్రి ముఖ్యముగా సృజనాత్మక, సమాచార వాఙ్మయ అనువాదానికి సంబంధించిన సమస్యలపై ప్రసంగిస్తారు.

.....

## ఢక్కాలోవిద్యార్థుల సమ్మె ప్రారంభం

ఢక్కా, ఏప్రిల్ 16

ఢక్కా విశ్వవిద్యాలయ విద్యార్థులు నేడు సమ్మెనారంభించారు తమ కోర్కెలను తీర్చకున్నచో సమ్మె నారంభిస్తామనివారు యీమధ్యే ప్రకటించి యుండిరి

రాజకీయ ఖైదీలను విడుదలనీ, వాక్స్వాతంత్ర్యం తదితర పౌరహక్కులను కొనసాగించాలని, పరీక్షలను వాయిదా వేయాలని విద్యార్థులు కోరారు కాని అధికారులు మాత్రం చలించలేదు.

ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు కూడా నేడారంభమైన పరీక్షలకు వెళ్లకుండా సమ్మెలో చేరారు

పరిస్థితిమాత్రం ప్రశాంతంగానే యుంది.

## కరీంనగర్‌లో శ్రీపి. వి. కి సన్మానం

(మా. వి.)

కరీంనగర్, ఏప్రిల్ 16

కరీంనగర్ కౌన్ మున్సిపాలిటీ ఆధ్వర్యమున కరీంనగర్ కోర్టు ఆవరణలో సమాచారమంత్రి శ్రీ పి. వి. నరసింహారావుకు సన్మానం చేయబడింది.

సన్మానమునకు మంత్రి ఆవాహిస్తూ కోర్టునకు మున్సిపాల్టీ ప్రత్యేకించిననరి యెకరాల నేలలో త్వరలో నూతన భవనం నిర్మింపబడగలదని తెలిపారు. తెలంగాణాలో పలుచోట్ల ప్రభుత్వ కార్యాలయాలు అద్దెయిండ్లలోనున్నవని. ప్రభుత్వం స్వంతభవనాలు నిర్మించుకోవాల్సిన ఆవశ్యకత యుందని మంత్రి యీ సందర్భమున అన్నారు.

కరీంనగర్ కేంద్ర సమాచారశాఖకు, స్థానిక గ్రంథాలయము, వ్యాపారుల సంఘాధ్యర్యమునకూడ మంత్రికి సన్మాన పత్రాలు సమర్పింపబడినవి.

అంతకుముందు కాంగ్రెస్ కార్యకర్తలక సమావేశంలో మాట్లాడుచు దేశాభివృద్ధికి నీతి, నిజాయితీలతోకృషి చేయాలని అభ్యర్థించారు. శ్రీయుతులు లక్ష్మీకాంతరావు, నరసింహారెడ్డి తదితరులుకూడ ఉపన్యసించారు.

కరీంనగర్ సమీపాన మూడు రోజులక్రితం రెండు లారీలు ఢీకొన్న ఫలితంగా ఒకలారీ డ్రైవరు మరణించాడని మా విలేఖరిద్వారా తెలిసింది. మరొకచోట యింకొకలారీ ప్రమాదంలో డ్రైవరుకు గాయాలు తగిలినవి.

కరీంనగర్ జిల్లా పలుగ్రామాలలో రాళ్ళవర్షం కురిసి పంటలకు అమిత నష్టం కలిగింది. ఇంకా అప్పటప్పుడు యిట్టి వర్షాలు కురియుచున్నట్లు జిల్లా కేంద్రానికి సమాచారాలందుచున్నవి.

---

## స్విడ్జర్లండ్‌కు పేట్ల ఎగుమతి

### హిందూస్థాన్ యంత్ర పరికరాల కర్మాగారంనుండి

బెంగళూరు, ఏప్రిల్ 16

హిందూస్థాన్ యంత్ర పరికరాల కర్మాగారంలో ఉత్పత్తి అయిన పేట్‌లు (అల్లికాస్ డిజైన్) త్వరలోనే స్విడ్జర్లండ్‌కు ఎగుమతి కాగల పని నేడిక్కడ ప్రకటించబడింది.

మిలియన్ స్విస్ ఫ్రాంకులకు పైబడివిలువ మేరకు యీ పేట్‌లు స్విడ్జర్లండ్ తెప్పించుకుంటున్నది.

గత యేడాదిన ప్రసిద్ధమైన యంత్ర పరికరాల కర్మాగారం పత్తివ జర్మనీకి మిల్లింగ్ మెషీన్లు ఎగుమతి చేస్తున్నది.

.....

## అధికార అభ్యర్థులను వ్యతిరేకించిన కాంగ్రెస్ వాదులు

### విచారణకై హైదరాబాదు డి.సి.సి. చే ట్రిబ్యునల్ ఏర్పాటు

హైదరాబాదు, ఏప్రిల్ 16

మూడవ జనరల్ యెన్నికలందు అధికార కాంగ్రెసు అభ్యర్థులకు వ్యతిరేకంగా పనిచేసిన కాంగ్రెసు వాదులపై వచ్చిన ఫిర్యాదులను పరిశీలించేందుకై హైదరాబాదు జిల్లా కాంగ్రెస్ కమిటీ క్రమశిక్షణచర్య ట్రిబ్యునల్‌ను యేర్పాటు చేసింది.

ఏప్రిల్ 11న ఏర్పాటు చేయబడిన యీ ట్రిబ్యునల్‌లో శ్రీయుతులు వి. రామారావు ఎం.ఎల్.ఏ (హైదరాబాదు డి.సి.సి. కార్యదర్శి), ఎస్. అనంతరెడ్డి (ఇబ్రాహింపటం సమితి అధ్యక్షులు), ఎస్. మధుసూదన్ రెడ్డి (హయాత్‌నగర్ సమితి అధ్యక్షులు) ఉన్నారు. ట్రిబ్యునల్ కన్వీనర్‌గా శ్రీ రామారావు వ్యవహరిస్తారు.

ఈ మధ్య వడగండ్ల వర్షాలవల్ల హైదరాబాదు జిల్లాలో పంటలకునష్టం కలిగినచోట్ల భూమి రెవిన్యూ మాఫీ నిచ్చుటకు ప్రభుత్వం నిర్ణయించినందున డి-సి-సి- ఒక తీర్మానం ద్వారా కృతజ్ఞత తెలిపింది. కాని యింతవరకు తీసుకోబడిన సహాయ చర్యలు మాత్రం సంతృప్తికరంగా లేవని అభిప్రాయపడింది. నష్టపడిన ప్రాంతాలను మంత్రులు శ్రీ రామచంద్రారెడ్డి, డా॥ లక్ష్మీనరసయ్య దర్శించినందుకు మరో తీర్మానం ద్వారా వారినభినందించారు.

హైదరాబాదు జిల్లా కాంగ్రెసు కమిటీ సభ్యత్వఉద్యమాన్ని జోరుగా ప్రారంభించాలనిడి-సి-సి-కార్యనిర్వాహకవర్గం తీర్మానించింది.

విద్యుచ్ఛక్తి కోతను వ్యవసాయ ప్రయోజనాల విషయంలో అమలు జరుపగూడదనిమరో తీర్మానంద్వారా అభ్యర్థించనైనది.

.....

ఉన్నిపారిశ్రామికుల రిబేటును ఖాదీకమీషన్ వారు 19 శాతమునుండి 10 శాతానికి తగ్గించినందుకుగాను ఈ నెల 18వ రాష్ట్రవ్యాప్తముగా నిరసన దినోత్సవము జరుప నిరయించారు.

## ఎలెక్ట్రానిక్ కంప్యూటర్ల నిర్వహణ

### యువ విద్యార్థులకు శిక్షణ

వాషింగ్టన్, ఏప్రిల్ 16

అమెరికన్ హైస్కూలువిద్యార్థులలో గణిత శాస్త్రంలో అభిమానంగలవారు ఎలెక్ట్రానిక్ కంప్యూటర్ల నిర్వహణ నేర్చుకొనటానికి ఎంతో ఆసక్తి చూపుతున్నారు. పందల కొలది విద్యార్థులు స్కూలు సెలవుదినాలలో ఈశిక్షణ ఇచ్చే తరగతులకు రావటానికి కుతూహలం చూపుతున్నారు.

ఉత్సాహవంతులయినకంప్యూటర్ నిర్వహణ నిపుణులు కాలేజీలవారువరి శ్రమలలో పనిచేస్తున్నవారు సైతము-విరామ సమయంలో ఇటువంటి తరగతులలో ఉచితంగా పాఠాలు చెప్పటానికి ముందుకు వస్తున్నారు.

వాషింగ్‌టన్ ప్రాంతంలో యిటువంటి ఒక సైలెట్ పథకంలో ఈతరగతులలో చేరిన 838 మంది విద్యార్థుల్లో దాదాపు అందరూ తమ తొలి కోర్సులను జయప్రదంగా పూర్తి చేశారు. 1970 నాటికి అమెరికన్ కంప్యూటరు పరిశ్రమలో 2.0,000 మంది కొత్త "కార్యక్రమ దారులు" (ప్రోగ్రామర్స్) కావలసి ఉంటారు ఈనాటి విద్యార్థులనేక మంది చిక్కు సమస్యలను కంప్యూటర్లు పరిష్కరించటంలో అవసరమైన, ఖచ్చితమైన, సూచనలను వివరంగా వ్రాయగల్గుతారు.

---

## నవహైదరాబాద్ నిర్మాత శ్రీ విశ్వేశ్వరయ్య

### హైదరాబాదు కార్పొరేషన్ సంతాప తీర్మానం

హైదరాబాదు ఏప్రిల్ 16

హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్ మోతగుండం విశ్వేశ్వరయ్య మృతికి సంతాపం తెలిపుతూ నేడొక తీర్మానం చేసింది. సభ్యులందరూ రెండు నిమిషాలపాటు మౌనముద్రవహించిన తర్వాత సమావేశం వాయిదా వేయబడింది.

అంతర్జాతీయ ఖ్యాతివార్జించి, ఇంజనీరింగ్, రంగంలోఅసామాన్యవిజయాలనుసాధించిన జాతిరత్నమునుమనము కోల్పోయామని ఆ తీర్మానములో పేర్కొనైనది.

తీర్మానాన్ని గూర్చి మాట్లాడిన సభ్యులు శ్రీవిశ్వేశ్వరయ్య నవహైదరాబాదు నిర్మాతయని వర్ణించారు. 1908 లో మూసీ వరదలు హైదరాబాదుకు తీవ్రనష్టంకలిగించినతర్వాతశ్రీవిశ్వేశ్వరయ్య నది యెగువభాగంలో రెండు రెడువులను నిర్మించాలని సలహాఇచ్చారు. అట్టి చెరువులనుండి నేడు నగరానికి నీరుకూడ విస్తృతంగా లభ్యమగుచున్నది. 4 సంవత్సరాలక్రితం హైదరాబాద్ సుందరరోడ్లు డ్రయినేజి పథకాలను వారే తయారు చేశారు

.....

## పారిశ్రామిక వివాదాలు

హైదరాబాదు, ఏప్రిల్ 16

హైదరాబాద్ సనత్‌నగర్‌లోని కోహినూర్ గాజు ఫ్యాక్టరీ ప్రయివేటు యజమానులకు, గుమాస్తాలకు ఉచిత వసతి కల్పించే విషయంలో వచ్చిన తగాదాను హైదరాబాద్ పారిశ్రామిక న్యాయస్థానానికి నివేదించారు.

నెల్లూరులోని మెస్సర్స్ చంద్రశేఖర ఐరన్, హార్డువేర్ స్టోర్ యజమానులకు. నెల్లూరు జిల్లా పౌరులు వంస్థల ఉద్యోగుల సంఘానికి చెందిన కార్మికుడైన శ్రీ కె. రామచంద్రయ్యకు ఆ కార్మికుడిని పని నుంచి తీసివేసే విషయంలో వచ్చిన తగాదాను గుంటూరు కార్మిక న్యాయస్థానానికి నివేదించారు.

---

## కేంద్ర మంత్రులతో నెహ్రూఫోటో

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16

కేంద్ర మంత్రిమండలి మహిళా సభ్యురాండ్రు శ్రీమతి లక్ష్మీమేనన్, డా॥ సుశీలానయ్యార్, శ్రీమతి శారదేశ్వరినిస్తా, శ్రీమతి సౌందరం రామచంద్రన్‌లతో ఫొటోగ్రాఫర్ల కోరికపై ప్రధాని శ్రీ నెహ్రూ నేడు ఫొటో తీయించుకున్నారు

.....

## మిట్టపల్లిలో "యూత్‌క్లబ్"

నిడ్దిపేట, ఏప్రిల్ 16

మిట్టపల్లి గ్రామములో నూతనముగా ప్రజల సహకారముతో 18 వ తేదీన ఒక యూత్‌క్లబ్‌ను ఆరంభించారు. క్లబ్బు కార్యనిర్వాహకవర్గం 8వ తేదీన ఏకగ్రీవముగా ఎన్నికైనది. అధ్యక్షులుగా శ్రీ డి. తిరుపతిరెడ్డి, కార్యదర్శిగా శ్రీ యం. రఘుపతిరెడ్డి, కోశాధికారిగా శ్రీ ఆర్. హన్మంతు, సాంస్కృతిక కార్యకలాపాల కార్యదర్శిగా శ్రీ ఎ. వెంకటరెడ్డి, పి. రాజయ్య, ఆర్. సంజీవ్, జనరల్ కాప్టెన్‌గా శ్రీ పి. చంద్రయ్య ఎన్నికైనారు. ఈక్లబ్బు ప్రారంభోత్సవము శ్రీరామనవమి రోజున స్థానిక విద్యాకమిటీ అధ్యక్షులు శ్రీ డి. రామచంద్రారెడ్డిచే జరుపబడినది. రాత్రి బహిరంగసభకు పంచాయతీ అధ్యక్షులు శ్రీ యస్. నర్సింగరావు అధ్యక్షత వహించారు.

గ్రామీణ విద్యాసంస్థల్లో అభ్యసిస్తున్న విద్యార్థినులు పొలాల్లోపనిచేస్తున్న దృశ్యం

## నగర వార్తలు

రాంకోటిలో శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవము

5-4-62 మొదలు 18-4-62 చైత్ర శుద్ధపాడ్యమి నుండి చైత్రశుద్ధ నవమి వరకు సంపూర్ణ రామాయణము హరికథా కాలక్షేపములు శ్రీమాన్ కొమాండూరి పరంకుశాచార్య భాగవతార్ గారిచే శ్రీ సీతారామాంజనేయ మందిరం రాంకోటలో జరుపబడెను ప్రతిదినము ఉదయం ప్రభాత్ ఫేరీలు, పూజలు జరుపబడినవి 18 వ తేదీన శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవము అతివైభవంగా జరుపబడింది ఉదయము ప్రభాత్ ఫేరి మందిర అలంకారము పచ్చని తోరణములతో రామాయణ రంగు రంగు పతాకాలతో దేవాలయము కళకళలాడుచుండెను వగలు శ్రీ సీతారాములవారి కళ్యాణ మహోత్సవ సందర్భమున ముఖ్యులు శ్రీ పూజ్యులగు మాడపాటి హనుమంతరావు సతి సుతులు యుక్తముగా విచ్చేసియుండిరి. మూడు గంటలకు సీతాకళ్యాణము, హరికథ చెప్పబడినది. సాయంకాలము శ్రీ రాముల వారి విగ్రహములను గజముపైన ఊరేగించారు.

### వైశాఖమేలా వివరాలు

వైశాఖమేలా రెండోదినం కార్యక్రమంలో ప్రఖ్యాత హిందీ చలనచిత్ర రంగంలోని ప్లేబ్యాక్ గాయకి శ్రీమతి గీతాదత్, ప్రఖ్యాతి గాయకుడు మహ్మద్ రఫీ తమ సంగీతం వినిపించారు. ప్లేబాక్స్ అకాడమీ వారి బృందంకూడా పాల్గొంది. పంజాబీ కళాకారుల బృందం బంగ్రా నృత్యం ప్రదర్శించింది. పంజాబ్ జానపద గాయకుడు లాల్ చంద్ యూలా జట్ కూడా రెండోరోజు కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రఖ్యాత తెలుగు చలనచిత్ర గాయనీ గాయకులు శ్రీమతి జిక్కి, ఎ. ఎం. రాజాలు తిరిగి రెండోరోజుకూడా ప్రేక్షకులు కోరిన పాటలు వినిపించారు.

రెండోరోజు కార్మిక మంత్రి శ్రీ గురుమూర్తి కూడా హాజరైనారు.


మీ క్లయిములను నివారించుటకు

రైల్వేలకు సహాయపడండి

తప్పుడు లేక క్రమముగా లేని మార్కింగ్‌వల్ల రైల్వేలకు సంబంధించినవి, యెవరూ కోరనట్టి సాధారణ వర్తకపు సరుకులు, యితర వస్తువులు గల ప్యాకేజీలు సాధారణంగా రైల్వే వారితో యుంటున్నవి. దీనిని నివారించి వ్యాపారరంగానికి, జాతికి కలుగు నష్టమును తగ్గించుటలో రైల్వేలకు మీ సహాయము అవసరము అందుకై యీ క్రింది విషయాలను పాటించాలి.

ప్యాకేజీలలో పంపిన వారి లేక సరుకుల వప్పగింత చేసుకొనిన వారి పేరు, చిరునామాతో కూడిన స్లిప్‌ను ఉంచాలి.

ప్యాకేజీలపై చేరవలసిన స్టేషన్ పూర్తి పేరును పెద్ద అక్షరాలలో క్రమంగా, స్పష్టంగా తెలియునట్లు వ్రాయాలి.

ప్యాకేజీలపై పాత గుర్తులేవైనా యుంటే తుడిచివేయాలి.

తేమనుండి వస్తువులు చెడిపోకుండుటకు చిన్నవస్తువుల బేళ్ళ లోపలి ప్యాకింగ్‌నకు ధృఢమైన వాటర్ ప్రూఫ్ కవర్‌ను లేక "800" కనీస పరిమాణము గల అల్కధీన్ ఫిల్మ్‌ను వాడాలి.

వాణిజ్యానికి, జాతికి క్లయిములను, నివారించదగు నష్టాలను అరికట్టుటలో రైల్వేలకు సహాయపడండి.

సెంట్రల్ & వెస్టరన్ రైల్వేలు



సెంట్రల్ రైల్వే

ఈ దిగువ పేర్కొనిన పనికి 1962 మే 1 వ తేదీ మధ్యాహ్నం 1 గంట వరకు నిర్ణీతఫారాలపై టెండర్లు స్వీకరించబడును. టెండర్ అంగీకరింపబడినప్పటినుండి మూడు నెలల్లో పని పూర్తిచేయాలి.

| | సుమారు విలువ | సంచకరము డిపాజిట్ |
|---|---|---|
| 1. లింగంపల్లి- హెచ్ ఎలెక్ట్రికల్స్ (ఇండియా) లిమిటెడ్ కొరకు సైడింగ్ ప్రొవిజియన్. | 57,000 | 1,425 |

ఇతర వివరాలు, టెండర్ ఫారాలు ఒక్కొక్కదానికి రు. 2 (రెండు రూపాయలు) చెల్లించి సికింద్రాబాద్ సెంట్రల్ రైల్వే డివిజనల్ సూపరింటెండెంట్ (ఇంజనీరింగ్ శాఖ) నుండి పొందవచ్చును.



3 వ సంయుక్త వారం

నరసూ వారి

శ్రీవల్లి కళ్యాణం

(సుబ్రహ్మణ్యస్వామి పుణ్యకథ) (తెలుగు)

నటీనటులు: పద్మిని, రాగిడి, శివాజీగణేశన్, చంద్రబాబు, టి ఆర్. మహాలింగం.

మనోహర్ టాకీస్- సికింద్రాబాద్

నేడు 2 ఆటలు: